# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No:-37ACDFM5465G1Z1



సంపుటి : 15 సంచిక : 24 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 22-12-2025 పేజీలు : 12 వెల రూ.3/




మీడియా సమావేశంలో ఉత్సాహంగా మాట్లాడుతున్న కేసీఆర్. చిత్రంలో లక్ష్మారెడ్డి, కేటీఆర్, సబిత, నిరంజన్, మధుసూదనాచారి, హరీశ్, జగదీశ్, శ్రీనివాస్‌గౌడ్

# వస్తున్నా.. తోలు తీస్తా!

## రెండేళ్లు మౌనంగా ఉన్నా.. తప్పదు కాబట్టే బయటకు వచ్చా

- రెండేళ్లు మౌనంగా ఉన్నా.. తప్పదు కాబట్టే బయటకు వచ్చా
- ప్రభుత్వానికి రియల్ ఎస్టేట్ దందా తప్ప.. ఏవీ పట్టడంలేదు
- రాష్ట్రానికి వచ్చే నీళ్లను కూడా కాపాడలేని దద్దమ్మ ప్రభుత్వం
- చంద్రబాబు కుట్రతోనే పాలమూరు ప్రాజెక్టు డీపీఆర్ వెనక్కి
- దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తోంది?
- బీజేపీ మొదటి నుంచీ తెలంగాణకు శనిలా వ్యవహరిస్తోంది
- కాంగ్రెస్, టీడీపీ పాలమూరుకు ద్రోహం చేశాయి
- సర్వభ్రష్ట కాంగ్రెస్ సర్కారుపై పోరాటం చేస్తాం
- రాష్ట్రంలో శాంతిభద్రతల్లేవ్.. నేరాలు పెరిగాయి
- అలవికాని హామీలిచ్చి, ప్రజలను రెచ్చగొట్టి మోసం చేశారు
- ఫార్మాసిటీ భూములను అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారు
- కేసీఆర్ చనిపోవాలని తిడుతున్నారు.. వారి నోటికి మొక్కాలె
- ఎంవోయూలకు చంద్రబాబు ఆద్యుడు.. ఇక్కడా అదే విధానం
- వైజాగ్‌లో స్టార్‌హోటళ్ల వంటమనుషులతో ఎంవోయూలు
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆగ్రహం

హైదరాబాద్, డిసెంబరు 21 : "ఇప్పటివరకు ఓ లెక్క.. రేపటి నుంచి మరో లెక్క. నేనే వస్తున్నా.. తోలు తీస్తా. ప్రజలతో కలిసి కాంగ్రెస్ భరతం పడతా" అని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతసేపూ రియల్ ఎస్టేట్ దందా తప్ప.. ప్రజా సంక్షేమం పట్టడంలేదన్నారు. అన్ని రంగాలను కుదేలు చేస్తున్న సర్వభ్రష్ట కాంగ్రెస్ సర్కారుపై పోరాటం చేస్తామని ప్రకటించారు. వారికి ఇన్నిరోజులు అవకాశం ఇచ్చామని, ప్రజలకేదో మంచి చేస్తారని ఇంతకాలం మౌనంగా ఉన్నానని, తప్పదు కాబట్టే బయటకు వచ్చానని తెలిపారు. 2లో

-మొదటిపేజీ తరువాయి

రోడ్డు మీద కాదు.. అసెంబ్లీలో

# చర్చిద్దాం రా!



- 811 టీఎంసీల నికర జలాల్లో 299 టీఎంసీలు చాలని సంతకం చేసింది ఆయనే
- కేసీఆర్ ఇప్పటికైనా బయటకు వచ్చారు.. స్వాగతిస్తున్నాం
- నీళ్లు, నిధులు, నిజాల గురించి మాట్లాడుకుందాం
- ఉమ్మడి రాష్ట్రంలోకన్నా ఆయన హయాంలోనే తెలంగాణకు అన్యాయం
- కేసీఆర్, కేటీఆర్‌లు ఆర్థిక ఉగ్రవాదులు
- హరీశ్‌రావు, కేటీఆర్ మధ్య గొడవలో కవిత బలి
- బీఆర్ఎస్-బీజేపీ ఒకటేనని తేలుతోంది
- కేసీఆర్ కోరితే జనవరి 2 నుంచే అసెంబ్లీ
- పాత్రికేయులతో ఇష్టాగోష్టిలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్:
పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుతో పాటు కృష్ణా? జలాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించేందు కు మాజీ సీఎం కే చంద్రశేఖరరావు (కేసీఆర్) అసెంబ్లీకి రావాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయన కోరితే జనవరి 2వ తేదీ నుంచే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు. కేసీఆర్ స్థాయికి, ఆయన వయస్సుకు అగౌరవం కలుగకుండా చూస్తామని హామీనిచ్చారు. 2లో



## సేవే పరమావధిగా ఎన్టీఆర్ ట్రస్టు

### ట్రస్టీ నారా భువనేశ్వరి వెల్లడి.. రంపచోడవరంలో మెగా వైద్య శిబిరం

**రంపచోడవరం, డిసెంబరు 21:** సేవే పరమావధిగా నిరుపేద కుటుంబాలకు, వైద్య, విద్య, మహిళలకు స్వయం ఉపాధి కల్పన లక్ష్యంగా అనేక కార్యక్రమాలు చేపట్టామని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్టు ట్రస్టీ నారా భువనేశ్వరి తెలిపారు. ఆదివారం అల్లూరి జిల్లా రంపచోడవరంలో జీఎస్ఎల్, జీఎస్ఆర్ హాస్పిటల్స్ సహకారంతో ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. తొలుత సీతపల్లి బాపనమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రంపచోడవరం వైటీసీ ఆవరణలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరానికి చేరుకున్న భువనేశ్వరికి వేదమంత్రాలతో పాటు ఆదివాసీలు సంప్రదాయ కొమ్ము నృత్యాలతో ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం భువనేశ్వరి మాట్లాడుతూ ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాల్లో 16,365 మెడికల్ క్యాంపులు నిర్వహించి 22.64 లక్షల మందికి వైద్య సేవలు అందించామన్నారు. రూ.22.97కోట్ల విలువైన మందులను ప్రజలకు పంపిణీ చేశామని చెప్పారు. సంజీవని ద్వారా 2,183 మొబైల్ క్యాంపులు నిర్వహించి 4.50 లక్షల మందికి వైద్య సేవలందించామన్నారు.

# తెలంగాణలో త్వరలో సర్



ఓటర్ల జాబితా సవరణలో తెలంగాణ దేశానికే దిక్సూచి • బీహార్ సర్‌ను ప్రామాణికంగా తీసుకోవాలి • బీఎల్‌వోల సమావేశంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్

హైదరాబాద్
త్వరలో తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియను నిర్వహిస్తామని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ తెలిపారు. దీనికి బూత్‌స్థాయి అధికారులు (బీఎల్‌ఓ) సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఏటా ఓటర్ల జాబితాల సవరణ ఉంటుందనీ, కొత్తగా వచ్చే ఓటర్లు, మరణించిన, బదిలీ అయినవారి వివరాలతో మారుతూనే ఉంటాయన్నారు. 'సర్' నిరంతర ప్రక్రియ అని స్పష్టంచేశారు. 2లో

## గాదె ఇన్నయ్యకు 14 రోజుల రిమాండ్..

హైదరాబాద్:
మావోయిస్టులకు మద్దతుగా వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై ప్రముఖ సామాజిక కార్యకర్త గాదె ఇన్నయ్యను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు అరెస్ట్ చేశారు. తెలంగాణలోని జనగామ జిల్లాలో ఆదివారం ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు.





## రైల్వే టికెట్ ధరల పెంపు

న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ సర్కారు దేశ ప్రజలపై మరో భారం మోపింది. టికెట్ ధరలను పెంచుతూ భారతీయ రైల్వే ప్రకటన చేసింది. ప్రతి 500 కిలోమీటర్ల దూరం ప్రయాణానికి నాన్ ఏసీ టికెట్లపై రూ.10 అదనపు భారం పడనున్నది. పెరిగిన రైల్వే ఛార్జీలు డిసెంబర్ 26 నుంచి అమలులోకి వస్తాయి. సబర్బన్ రైలు ప్రయాణ ఛార్జీలను రైల్వే పెంచలేదు. అయితే ఎక్కువ దూరం ప్రయాణాలకు సంబంధించిన ఛార్జీలు పెరిగాయి.

## ఉపాధికి ఆచరణాత్మక ముగింపు




ముంబయి : వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) (వీబీ జీ రామ్ జీ)తో మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ (ఎంజీఎన్ఆర్ఈజీఏ)కు కేంద్ర ప్రభుత్వం ఆచరణాత్మకంగా ముగింపు పలికిందని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదిప్రశాంత్ భూషణ్ ఆదివారం మర్శించారు.

## వస్తున్నా.. తోలు తీస్తా!

హైదరాబాద్, డిసెంబరు 21 : "ఇప్పటివరకు ఓ లెక్క. రేపటి నుంచి మరో లెక్క. నేనే వస్తున్నా.. తోలు తీస్తా. ప్రజలతో కలిసి కాంగ్రెస్ భరతం పడతా" అని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతసేపూ రియల్ ఎస్టేట్ దందా తప్ప.. ప్రజా సంక్షేమం పట్టడంలేదన్నారు. అన్ని రంగాలను కుదేలు చేస్తున్న సర్వభ్రష్ట కాంగ్రెస్ సర్కారుపై పోరాటం చేస్తామని ప్రకటించారు. వారికి ఇన్నిరోజులు అవకాశం ఇచ్చామని, ప్రజలకేదో మంచి చేస్తారని ఇంతకాలం మౌనంగా ఉన్నానని, తప్పదు కాబట్టే బయటకు వచ్చానని తెలిపారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేతల సంయుక్త సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రానికి వచ్చే నీళ్లను కూడా కాపాడలేని దద్దమ్మ ప్రభుత్వమన్నారు. కేవలం 40 టీఎంసీలు చాలునంటూ కేంద్రానికి ఎలా లేఖ రాస్తారని ప్రశ్నించారు. తెలంగాణకు బచావత్ ట్రైబ్యునల్ 90 టీఎంసీల నీటి కేటాయింపులు చేసిందని తెలిపారు. అదనంగా వచ్చేవాటితో కలిపి 165 టీఎంసీల వరకు తీసుకెళ్లవచ్చని, దాంతో పాలమూరులో ఆరున్నర లక్షల ఎకరాలతోపాటు మరో కొంత కలిపి మొత్తం 13 లక్షల ఎకరాలకు నీరు వస్తుందని భావించామని చెప్పారు. తద్వారా పాలమూరు జిల్లాకు ఉపశమనం లభిస్తుందని అనుకున్నామన్నారు. కానీ, కేంద్రం కొత్తగా తాఖీదు ఇచ్చిందని, అందుకు కాంగ్రెస్ ఎందుకు తల ఊపుతోందని మండిపడ్డారు. 45 టీఎంసీలు ఇవ్వమని ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ ఎలా లేఖ రాస్తారని ప్రశ్నించారు. సర్కారుకు సంబంధించి ప్రతి విషయంలోనూ చెక్ చేస్తామన్నారు. అనేక అంశాలపై పోరాడుతున్నామని, భూ దందాలపై కొట్లాడుతున్నామని తెలిపారు.

**ఇక మౌనంగా ఉండేది లేదు..**

గోదావరి జలాల దోపిడీ జరుగుతుంటే.. ఎవరి ప్రయోజనాల కోసం చప్పుడు చేయకుండా ఉన్నారని కేసీఆర్ ప్రశ్నించారు. ఇక నుంచి తానే స్వయంగా రంగంలోకి దిగుతానన్నారు. రెండు మూడు రోజుల్లో పెద్ద ఎత్తున సమావేశాలు నిర్వహిస్తామని, ప్రతి ఊరిలో దప్పు కొడతామని, జలదోపిడీపై ఎండగడతామని ప్రకటించారు. తెలంగాణ ప్రయోజనాల కోసం ఎవరితోనైనా కొట్లాడతామన్నారు. రాష్ట్ర హక్కులను రక్షించుకోవాలని, ఈ విషయంలో తాను మౌనంగా ఉండేదిలేదన్నారు. పాలమూరుపై కేంద్రం తీరును నిలదీస్తామన్నారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో, 20ఏళ్ల టీడీపీ పాలనలో పాలమూరు జిల్లాను కోలుకోలేని దెబ్బకొట్టారని ఆరోపించారు. భీమా ప్రాజెక్టు, తుంగభద్ర ఎడమకాల్వ ద్వారా 174 టీఎంసీల నీరు పాలమూరు జిల్లాకు రావాల్సి ఉందన్నారు. నిజానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటే.. తెలంగాణకు పెనుశాపంగా మారిందని, అందులో ఉమ్మ డి పాలమూరు జిల్లా చాలా నిరాదరణకు గురైందని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో నీళ్లు అడగలేదని, అయి నా.. జూరాలను అక్కడే కట్టాలని 70 టీఎంసీల నీటి ని ట్రైబ్యునల్ స్వయంగా కేటాయించిందని పేర్కొన్నారు. ఇదంతా 1974-76 మధ్య జరిగిందని, అప్పటి సీఎం అంజయ్య పునాదిరాయి వేస్తే.. పట్టించుకున్నవారే లేరని అన్నారు.

**గులాబీ జెండా ఎగిరాకే..**

"బ్యారేజీ కట్టారు కానీ, కాల్వలు లేవు.. నీళ్లు పారవు. 2001లో గులాబీ జెండా ఎగిరే వరకు ఇదే పరిస్థితి ఉండేది. పాలమూరు జిల్లాను అప్పటి సీఎం చంద్రబాబు దత్తత తీసుకుని ఇష్టం వచ్చినట్లు పునాదిరాళ్లు వేసుకుంటూ పోయారే తప్ప.. నిర్మాణాలు చేసిందే లేదు. కరా?టక రాష్ట్రానికి రూ.13 కోట్ల పరిహారం ఇవ్వకపోవడంతో అప్పట్లో బాబును ప్రశ్నించాను. తీవ్రమైన విమర్శ లు చేస్తే.. కరా?టకకు పరిహారం చెల్లించి, జూరాల కట్టించాడు. అయితే 80 వేల ఎకరాలకు పారాల్సిన జూరాల 20 వేల ఎకరాలకు పడిపోయింది. తెలంగాణ వచ్చా క.. పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చాం. నెట్టెంపాడు, భీమా, కల్వకుర్తిని లైన్‌లోకి తెచ్చి 6.50 లక్షల ఎకరాల ఆయకట్టును అందుబాటులోకి తెచ్చాం. మిషన్ కాకతీయలో ప్రాధాన్యమిచ్చి మైనర్ ఇరిగేషన్ సామర్థ్యాలు పెంచాం. వాగులపై చెక్ డ్యామ్‌లు కట్టాం. వీటి ద్వారా మరో 1.50 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చింది. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తూనే.. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని తెరమీద కు తెచ్చాం. అన్ని అనుమతులు సాధించి ప్రక్రియ మొదలు పెట్టేలోపు ప్రభుత్వం మారింది" అని కేసీఆర్ అన్నారు.

**ఫార్మాసిటీని అమ్మేసే ప్రయత్నం..**

ఐడీపీఎల్‌ను నెహ్రూ హయాంలో పెట్టారని, దాని పుణ్యాన కొందరు సొంతంగా ఫార్మా పెట్టి విస్తరించారని కేసీఆర్ తెలిపారు. ఆ తర్వాత విస్తరించి హైదరాబాద్ ఫార్మా హబ్‌గా మారిందన్నారు. అయితే వాటి నుంచి వచ్చే రసాయనాలు, వ్యర్థాలతో అంతా కలుషితం చేస్తాయని ముచ్చర్లలో ఫార్మాసిటీ, యూనివర్సిటీ ఏర్పాటుకు సంకల్పించామని చెప్పారు. అందుకోసం 20 వేల ఎకరాల అవసరం కాగా.. 14 వేల ఎకరాలను సేకరించామ ని, కేంద్రం పర్యావరణ అనుమతులు సైతం మంజూరు చేసిందని అన్నారు. కానీ, ఇప్పుడు దాన్ని అమ్మేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఫ్యూచర్ సిటీ ఎవరికి కావాలి? వైబ్రెంట్ సిటీ నువ్వు చేసేదేంటి? అంటూ సీఎం రేవంత్‌రెడ్డినుద్దేశించి వ్యాఖ్యానించారు. అందరూ తలో చేయి వేస్తేనే హైదరాబాద్ ఇంత పెద్దసిటీ అయిందన్నారు. ఫార్మాసిటీ కోసం తీసుకున్న భూములను దాని ఏర్పాటు కోసమే వాడతామనే కండిషన్ ఉందని, హైకోర్టుకు కూడా ప్రభుత్వం అదే చెప్పిందని తెలిపారు. కానీ, అక్కడ అంబానీ కోసం 3వేల ఎకరాలు ఇస్తామంటున్నారని, ఇదెక్కడి దందా? అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రాన్ని ఏం చేయదలుచుకున్నారని నిలదీశారు. కాంగ్రెస్ పాలసీలన్నీ గందరగోళంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వాలు బిజినెస్ మీట్లు పెట్టడం, ఎంవోయూ చేసుకోవడం సహజమని, కానీ.. హైప్ క్రియేట్ చేశారని తప్పుబట్టారు.

కేసీఆర్ చచ్చిపోవాని తిడుతున్నరు..

రాష్ట్ర ప్రభుత్వాన్ని నడిపించడం చేతగాక, తనను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని, వాళ్ల నోటికి మొక్కాలని కేసీఆర్ అన్నారు. "కేసీఆర్ చచ్చిపోతే బాగుండునని తిడుతున్నారు. స్కూలు పిల్లల వద్దకు వెళ్లినా, యూనివర్సిటీకి వెళ్లినా, ఎక్కడ మీటింగ్ పెట్టినా.. నన్ను తిట్టడానికే ప్రాధాన్యమిస్తున్నారు. దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నారు" అని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. తాను రంగంలోకి దిగానని, రేపటి నుంచి ప్రజాక్షేత్రంలో అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ గంగలో కలిసిపోయిందని, రాష్ట్రంలో భూముల ధరలు పడిపోయాయన్నారు. గతం లో డాంబర్ రోడ్డుకు ఆనుకొని రాష్ట్రంలో ఏ మూలన ఉన్నా ఎకరం రూ.50 లక్షలు పలికిందని, నాలుగెకరాలున్న రైతులు కోటీశ్వరులమని సంతోషపడ్డారని పేర్కొన్నారు. కానీ, ఇప్పుడు భూముల ధరలు పాతాళానికి పడిపోయాయని, ఒక్క ఎకరం కూడా అమ్ముడుపోయే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పాలకులు ప్రజలను వం చించి అందరినీ ఏడిపిస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికే ఇబ్బంది పడాల్సి వస్తోందంటూ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు. రూ.2.90 లక్షల కోట్లు మాత్రమే గత ప్రభుత్వం అప్పులు చేసినట్లు కాగ్ చెప్పింది కదా? అని గుర్తు చేశారు. ఏది ఏమైనా పాలమూరు- రంగారెడ్డి విషయంలో రాజీ పడబోమని, ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వాన్ని నిద్రపోనీయమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజల కోసమని అన్నారు.

ఎంవోయూలకు ఆద్యుడు చంద్రబాబే

ఎంవోయూలకు ఆధ్యుడు చంద్రబాబునాయుడని కేసీఆర్ అన్నారు. చంద్రబాబు లెక్కల ప్రకారం ఏపీకి రూ.20 లక్షల కోట్లు రావాలని, తొలుత వైజాగ్‌లో ఇటువంటి సమ్మిట్‌లు పెటి.. ఎంవోయూ చేసుకున్నారని తెలిపారు. చివరికి ఆ ఎంవోయూలు చేసుకున్నవారు వైజాగ్‌లో వంటమనుషులని అన్నారు. ఏపీ ఎంవోయూల్లో ఆఖరికి 10 వేల కోట్లు కూడా రాలేదని పేర్కొన్నారు. తాను సీఎంగా ఉన్న సమయంలో మధ్యప్రదేశ్‌కు వెళ్తే అక్కడ ప్రధాని మోదీ చేసుకున్న 14 లక్షల కోట్ల ఎంవోయూలు అన్నీ బోగస్ అని ఆ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రే తనతో స్వయంగా చెప్పారని తెలిపారు. బోగస్ ఎంవోయూలతో ప్రజల్ని ఎందుకు మోసం చేస్తున్నారని ప్రశ్నించారు. తమ హయాంలో బిజినెస్ మీట్‌లు, కాంక్లేవ్‌లు పెట్టలేదన్నారు. మంచి పాలసీలు తీసుకువస్తే.. పారిశ్రామికవేత్తలు వారే స్వయంగా వస్తారని ఆయన అన్నారు.

# త్వరలో తెలంగాణలో సర్

హైదరాబాద్

త్వరలో తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) ప్రక్రియను నిర్వహిస్తామని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్‌కుమార్ తెలిపారు. దీనికి బూత్‌స్థాయి అధికారులు (బీఎల్‌ఓ) సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఏటా ఓటర్ల జాబితాల సవరణ ఉంటుందనీ, కొత్తగా వచ్చే ఓటర్లు, మరణించిన, బదిలీ అయినవారి వివరాలతో మారుతూనే ఉంటాయన్నారు. 'సర్' నిరంతర ప్రక్రియ అని స్పష్టంచేశారు. ఇప్పటికి 13 రాష్ట్రాల్లో ఆ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. త్వరలో తెలంగాణ రాష్ట్రంలో అమలయ్యే 'సర్'కు అందరూ సహకరించాలని కోరారు. భారత ఎన్నికల వ్యవస్థలో బీఎల్‌వోలదే కీలకపాత్ర అని చెప్పారు. ఓటర్ కార్డులకు ఆధార్‌ను లింక్ చేయాలనే వాదనను ఆయన తోసిపుచ్చారు. ఆధార్ కార్డు కేవలం గుర్తిపు కార్డు మాత్రమేననీ, పౌరసత్వ గుర్తింపునకు రుజువు కాదని తేల్చిచెప్పారు. దాన్ని ఓటర్ గుర్తింపు కార్డుకు లింక్ చేయడం కుదరదని చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో బూత్ లెవల్ ఆఫీసర్స్ (బీఎల్‌వో)తో ఆయన ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిం చారు.

దీనికి రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ సందరరేగా జ్ఞానేష్‌కుమార్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా శుద్ధిలో తెలంగాణ దేశానికి ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. ఇటీవల బీహార్ లో విజయవంతంగా పూర్తయిన ఎస్‌ఐఆర్ ప్రక్రియను ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు. భారత ఎన్నికల వ్యవస్థ, రాజ్యాంగ పరిరక్షణకు బీఎల్‌వోలే వెన్నెముక అని చెప్పారు. వారి నిబద్ధత, క ృషిపైనే ఓటర్ల జాబితా శుద్ధి విజయం ఆధారపడి ఉంటుందని తెలిపారు. ప్రపంచం మొత్తం భారతదేశ ఎన్నికల నిర్వహణను ఆసక్తిగా గమనిస్తున్నదని తెలిపారు. బీహార్‌లో భారీ ఎస్‌ఐఆర్ ప్రక్రియ ఎలాంటి లోపాలు లేకుండా పూర్తయిందని ఓ ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సుమారు 7.5 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని గుర్తు చేశారు. ఈ మొత్తం ప్రక్రియలో ఒక్క ఫిర్యాదు కూడా నమోదు కాలేదనీ, రీపోలింగ్, రీకౌంటింగ్ అవసరం రాకపోవడం విశేషమని అన్నారు.

ఈ విజయానికి కారణమైన బీహార్ బీఎల్‌వోలను ఈ సందరరేగా ఆయన అభినందించారు. తెలంగాణ విస్తీర?ం కెనడా కంటే పెద్దదని పేర్కొన్నారు. సమగ్ర ఓటర్ల జాబితా శుద్ధి పూర్తయిన తర్వాత రాష్ట్రంలో ఎన్నికల పరిపాలన ఒక కొత్త యుగంలోకి అడుగుపెడుతోందన్నారు. పలువురు బీఎల్‌వోలు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన కీలక గణాంకాలను వివరించారు. రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య, జిల్లాలు, ఎమ్మెల్యే నియోజకవర్గాలు, ఎంపీ నియోజకవర్గాలు తదితర వివరాలను వివరించారు. సమావేశంలో అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వరరెడ్డి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర?న్, సీనియర్ డిప్యూటీ సీఈసీ పవన్‌కుమార్ శర్మ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ఓటర్లే దేశానికి దారి చూపుతున్నారు

పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం తక్కువగా ఉండటానికి పట్టణ ఓటర్ల నిరాసక్తతే ప్రధాన కారణమని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల ఓటర్లు మాత్రం ఉత్సాహం గా క్యూలో నిలబడి ఓటు హక్కును వినియోగిస్తూ దేశానికి దారి చూపుతున్నారని తెలిపారు. భారతదేశంలో ఎన్నికలు పూర్తిగా దేశ చట్టాల ప్రకారమే నిర్వహిస్తున్నామనీ, ఆ చట్టాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాల్సిందేనని స్పష్టంచేశారు. 'ఇంటర్నేషనల్ ఐడియా'కు దాదాపు మూడు దశాబ్దాల తర్వాత మనదేశానికి చైర్మెన్ పదవి లభించిందని తెలిపారు. ఇది భారత ఎన్నికల సంఘం ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయమైన, వినూత్న ఎన్నికల నిర్వహణ సంస్థగా గుర్తింపు పొందిందనడానికి నిదర్శనమని చెప్పారు. దేశంలో 29 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాల్లో కలిపి 90 కోట్లకు పైగా ఓటర్లు ఉన్నారని తెలిపారు.

## అసెంబ్లీకి రండి:అన్నీ చర్చిద్దాం

హైదరాబాద్:

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుతో పాటు క ృషా? జలాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించేందు కు మాజీ సీఎం కే చంద్రశేఖరరావు (కేసీఆర్) అసెంబ్లీకి రావాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయన కోరితే జనవరి 2వ తేదీ నుంచే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు. కేసీఆర్ స్థాయికి, ఆయన వయస్సుకు అగౌరవం కలుగకుండా చూస్తామని హామీనిచ్చారు. ప్రధాన ప్రతిపక్షనేతగా వివిధ అంశాలపై చట్టసభల్లో మాట్లాడాలి తప్ప రోడ్లమీద కాదంటూ చురకలంటించారు. పదేండ్ల పాటు రాష్ట్రంపై కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్ ఆర్థిక ఉగ్రవాదానికి పాల్పడ్డారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆదివారం రాత్రి జరిగిన ఇష్టాగోష్టిలో సీఎం రేవంత్‌రెడ్డి గట్టిగా కౌంటర్ ఇచ్చారు.

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికల ఫలితాల తర్వాత కేసీఆర్‌లో పరివర్తన వస్తుందని ఆశించామన్నారు. కానీ, అబద్ధాలే పెట్టుబడిగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. వివిధ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన కాంగ్రెస్ పార్టీ కలుగులోంచి ఎలుకను లాగినట్టు ఫామ్‌హౌస్ నుంచి కేసీఆర్‌ను బయటకు లాక్కొచ్చిందని వ్యంగ్యంగా అన్నారు. ఉమ్మడి రాష్ట్రంతో పోలిస్తే కేసీఆర్ హయాంలోనే తెలంగాణలో జలదోపిడీ ఎక్కువగా జరిగిందంటూ లెక్కలు వివరించారు. క ృషా?నది పరివాహక ప్రాంతాలైన నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలకు కేసీఆర్ మరణశాసనం రాశారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర నీటి హక్కులను ఆంధ్రప్రదేశ్‌కు బాండ్ పేపర్‌పై రాసిచ్చిందే కేసీఆర్ అనీ, ఈ విషయాన్ని అసెంబ్లీ సాక్షిగా ప్రకటిస్తామనే భయంతోనే ఆయన అసెంబ్లీకి రావట్లేదని చెప్పారు.ఆయన తన హయాంలో కాంట్రాక్టులు, కమీషన్ల కోసం కక్కుర్తి పడ్డారే తప్ప, పాలమూరు-రంగారెడ్డిపై ఎన్నడూ ద ృష్టి పెట్టలేదని వివరించారు. కేసీఆర్ తన పదేండ్ల పాలనలో మక్తల్, నారాయణపేట, డిండి, ఎస్‌ఎల్‌బీసీ, రాజీవ్‌సాగర్, సీతారామ ప్రాజెక్టులను ఎందుకు పూర్తిచేయలేదని ప్రశ్నించారు. పదేండ్లలో రూ.2 లక్షల కోట్లను నీటిపారుదలపై ఖర్చుచేశారనీ, ఆ డబ్బులన్నీ ఎటు పోయాయని నిలదీశారు. కేసీఆర్ పాలనలో జరిగిన ఆర్థిక అరాచకత్వాన్ని సరిచేసుకుంటూ రాష్ట్రాన్ని క్రమంగా గాడిలో పెడుతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తమ ప్రభుత్వం ఇప్పటి వరకూ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై రూ.6,800 కోట్లు ఖర్చుచేసిందని ప్రకటించారు. బీఆర్ఎస్ హయాంలో సమర్పించిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు డీపీఆర్ సరిగా లేదనే కారణంతోనే కేంద్రం దాన్ని తిప్పి పంపిందని గుర్తుచేశారు. క ృషా? బేసిన్‌లో తెలంగాణ వాటా కచ్చితంగా ఇవ్వాల్సిందేనంటూ తాము కొట్లాడుతున్నామన్నారు.కానీ కేసీఆర్ తన హయాంలో తెలంగాణకు 34 శాతం నీటి వాటా కావాలని సంతకం పెట్టి, మిగతా 64 శాతం ఆంధ్రకు కేటాయించారని విమర్శించారు. ఈ నిజాల్ని నిగ్గుతేల్చేందుకే కేసీఆర్ అసెంబ్లీకి రావాలని ఆహ్వానిస్తున్నామన్నారు. పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్రప్రదేశ్ నీళ్లను తరలించుకుపోతున్నారంటూ కేసీఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారనీ, అసలు ఆ అవకాశం ఇచ్చిందే ఆయనని స్పష్టం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో వివాదాలపై బీఆర్ఎస్ ఏనాడూ స్పందించలేదని గుర్తుచేశారు. తాము అధికారంలోకి వచ్చాక నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వయంగా ఢిల్లీకి వెళ్లి న్యాయనిపుణులతో చర్చించి సుప్రీం కోర్టులో, అపెక్స్ కౌన్సిల్‌లో ట్రిబ్యునల్‌లో ఉన్న వివాదాల పరిష్కారానికి క ృషి చేస్తున్నారని తెలిపారు. వరి దిగుబడి విషయంలో కేసీఆర్ చెప్పేవన్నీ అబద్ధాలేనని కొట్టిపారేశారు. కాళేశ్వరం కూలిపోయినా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2025 ఖరీఫ్‌లో 61 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని గుర్తుచేశారు.కుమ్ములాటలవల్లే బయటకొచ్చారు

బీఆర్ఎస్‌లోని అంతర్గత కుమ్ములాటలను చూసే కేసీఆర్ బయటకొచ్చారు తప్ప, ప్రజలపై ప్రేమతో కాదని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. కేటీఆర్-హరీశ్‌రావు మధ్య తగువులాటలో కవితను బయటకు తరిమేశారని సానుభూతి వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్‌కు ఐరన్‌లెగ్‌గా ముద్ర పడ్డదని ఎద్దేవా చేశారు. కేటీఆర్‌కు పార్టీని అప్పజెప్తే, తన గతేం కావాలనే ఉద్దేశంతో హరీశ్‌రావు అవకాశం కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. హరీశ్‌కు అధ్యక్ష, వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి దక్కితే రూ.5 వేల కోట్ల మేర ఉన్న ఆ పార్టీ స్థిర, చర ఆస్తులన్నీ దక్కుతాయనీ, ఇదే ఆయన ఆశ అని విశ్లేషించారు. రాష్ట్ర అప్పుల సహా అసెంబ్లీలో వివరిస్తామనీ, కేసీఆర్ రూ.8.11 లక్షల కోట్లు అప్పు తెచ్చి తమ ప్రభుత్వంపై రుద్దారని చెప్పుకొచ్చారు.ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి అప్పులపై 11.05 శాతంగా ఉన్న వడ్డీని 7.25 శాతానికి తగ్గించగలిగామని వివరించారు. రుణాలు తీర్చాల్సిన కాలపరిమితిని 12 ఏండ్ల నుంచి 30 ఏండ్లకు పెంచగలిగామన్నారు. ఇటీవల ప్రధాని మోడీ బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులతో కేసీఆర్ ఆరోగ్యం గురించి వాకబు చేసినట్టు పత్రికల్లో చూశాననీ, అంటే ఆయనపై సీబీఐ ఎంక్వైరీలన్నీ వెనుకపట్టు పట్టినట్టేనా అని వ్యంగ్యంగా చెప్పుకొచ్చారు. ఫార్ములా ఈ రేస్‌కు సంబంధించి సీనియర్ ఐఏఎస్ అర్వింద్‌కుమార్‌పై విచారణను కేంద్రం ఎందుకో ముందుకు సాగనివ్వడం లేదని అనుమానాలు వ్యక్తం చేశారు. దీన్నిబట్టే బీఆర్ఎస్-బీజేపీ బంధం తెలిసిపోతుందన్నారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ, ఏపీలకు చెందిన నీటి వాటాలు, క ృషా?జలాలు, బడ్జెట్‌లు, అప్పులు, వాటికి వడ్డీల గురించి సోదాహరణంగా వివరిస్తూ వాటిలోని సాంకేతిక, న్యాయపరమైన అంశాలను సుదీరంగా వివరించారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తుందని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు..కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పల్స్ పోలియా కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, చిన్నారులకు స్వయంగా పోలియా చుక్కలు వేశారు...ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్న ఆయన, పోలియా రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష?, గ్రామ టీడీపీ సీనియర్ నాయకుడు కృష? యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

## ఈ నెల 22న ప్రజా సమస్యల పరిష్కార వేదిక.



అర్జీలు లో నమోదు చేసుకోవచ్చు.
సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100.
జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ఈ నెల 22న (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో %ఎవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% ద్వారా కూడా సమర్పించవచ్చన్నారు.అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు.అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు.అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

## చక్కటి జీవితానికి రెండు చుక్కలు



### -వైద్యాధికారి డాక్టర్ వెంకటరెడ్డి.

మహానంది, పల్లె వెలుగు :

ప్రతి చిన్నారి భవిష్యత్తులో చక్కటి జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించుకోవాలని గాజులపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. వైద్యాధికారి డాక్టర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు, ప్రతి ఒక్కరూ నిండు ఆరోగ్య జీవితానికి రెండు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించుకోవాలని పిలుపునిచ్చారు. పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించి, దేశాన్ని పోలియో రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ మల్లేశ్వరి, పి హెచ్ ఎన్ సీతారాములు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాణ్యంలో ఘనంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలుకల్లూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించి, కేక్ కట్ చేసిన కార్పొరేటర్లు, నాయకులు





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పాణ్యం నియోజకవర్గంలో ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గవ్యాప్తంగా పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించాయి.కల్లూరు అర్బన్ పరిధిలోని 29వ వార్డులో కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందరరేగా నాయకులు, కార్యకర్తలు తొలుత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఉత్సాహంగా పాల్గొన్న అభిమానులు, మహిళలు:జగన్ మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు, మండల స్థాయి నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళలు, పార్టీ కార్యకర్తలు మరియు జగన్ అభిమానులు పాల్గొని తమ ప్రియతమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంట్లో వెలుగులు నింపాయని, ఆయన మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తున్నట్లు ఈ సందరరేగా నాయకులు పేర్కొన్నారు.

# చిన్నారి బంగారు భవిష్యత్తుకు రెండు చుక్కలు.

0 - 5 సంవత్సరాల లోపు
చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించండి.
జిల్లాలో 2.35 లక్షల మందికి పోలియో
చుక్కలు వేయడం లక్ష్యం.
జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

మళ్లీ వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



0-5 సంవత్సరాలలోపు చిన్నారులందరికీ రెండు పోలియో చుక్కలు వేయించి తమ చిన్నారి బంగారు భవిష్యత్తుకు నిండు నూరేళ్ల రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల పట్టణం నూనెపల్లి ప్రాంతంలోని ఠాగూర్ పురపాలక ప్రాథమిక పాఠశాలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, రాష్ట్ర వైద్యశాఖ జాయింట్ డైరెక్టర్ దేవసాగర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 0-5 సంవత్సరాలలోపు చిన్నారులందరికీ రెండు పోలియో చుక్కలు వేయించి తమ చిన్నారుల బంగారు భవిష్యత్తుకు రక్షణ కల్పించాలన్నారు. దేశవ్యాప్తంగా 1995 సంవత్సరం నుంచి పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్నామని, పోలియో రహిత దేశంగా భారత్ నిలవాలన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వాల నిరంతర కృషి ఫలితంగా ఈ లక్ష్యాన్ని సాధించగలిగామని అన్నారు. పోలియో వ్యాధి మూడు రకాలుగా (టైప్%--%1, టైప్%--%2, టైప్%--%3) ఉంటుందని, ఇందులో టైప్%--%2, టైప్%--%3 రకాలు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో పూర్తిగా నిర్మూలించబడినట్లు తెలిపారు. అయితే టైప్%--%1 రకం ఇప్పటికీ కొన్ని చుట్టుపక్కల దేశాల్లో కనిపిస్తున్న నేపథ్యంలో మనమందరం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. పోలియో పూర్తిగా అంతరించిపోయిందన్న భావన ప్రజల్లో ఉండకూడదన్నదే ప్రభుత్వ ఆలోచన అని స్పష్టం చేశారు. ప్రతి చిన్నారి బంగారు భవిష్యత్తు కోసం రెండు పోలియో చుక్కలు తప్పనిసరి అని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ ఏడాది జిల్లాలో 2 లక్షల 35 వేల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ప్రయాణాల్లో ఉన్న పిల్లల సౌకర్యార్థం బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, మార్కెట్ ప్రాంతాలు తదితర ప్రాంతాల్లో 46 ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రయాణాల్లో ఉన్న చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పుట్టిన వెంటనే శిశువుకు కూడా రెండు పోలియో చుక్కలు వేయవచ్చని, 0 నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేస్తున్నామని తెలిపారు. ఏదైనా కారణంతో పోలియో చుక్కలు వేయించుకోలేని కుటుంబాల వద్దకు రేపటి నుంచి వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే పుట్టిన ప్రతి పిల్లవాడికి ప్రభుత్వం సూచించిన అన్ని టీకాలు వేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆశా, ఏఎన్ఎం, వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వచ్చి టీకాల గురించి పూర్తి సమాచారం ఇస్తారని చెప్పారు. టీకాలు వేస్తే పిల్లలకు జ్వరం వస్తుందన్న అపోహలను నమ్మవద్దని, ప్రభుత్వం సూచించిన వ్యాక్సిన్లను పిల్లలకు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు.

అంగన్వాడీ కేంద్రాల్లో ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన అన్ని రకాల పోషకాహారం అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు, ఐదు సంవత్సరాలు పైబడిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకుంటారో ప్రభుత్వం కూడా అదే రీతిలో పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తోందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సౌకర్యాన్ని ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఈ సందరరేగా కోరారు.

# నిరుపేదల అభ్యున్నతికి అనేక పథకాలు

మహానంది, పల్లె వెలుగు



నిరుపేదల అభ్యున్నతికి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు కొమ్మా మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ..సంక్షేమ పథకాల సృష్టికర్త వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు.ఆయన పాలనలో అన్నివర్గాల ప్రజల ప్రజలు సుఖంగా ఉన్నారని కొనియాడారు. భగవంతుడి దయ,ప్రజల ఆశీస్సులతో ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి, సర్పంచ్ లక్ష్మిరెడ్డి, ఎంపీటీసీ మల్లికార్జున రెడ్డి,గాజులపల్లె వైయస్సార్సీపీ నేత, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి కొండా మధుసూదన్ రెడ్డి, కందుల రఘురాం రెడ్డి, కృషా?రెడ్డి, వైయస్సార్సిపి నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు పోలియో చుక్కలు చిన్నారుల జీవితాలకు భరోసా

దొర్నిపాడు డిసెంబర్ 21 పల్లె వెలుగు న్యూస్



దొర్నిపాడుమండలంలోనిపరిసర గ్రామాలలో ఆదివారంపోలియో చుక్కల కార్యక్రమం ఉదయం ఏడు గంటల నుంచి ప్రారంభం అయినది %శీ% స%శీ% నుండి 5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేశారు మండలంలోని గుండుపాపల గ్రామంలో గ్రామ సర్పంచి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పిల్లలకు పోలియో చుక్కలు వేశారు, ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం పిల్లలకురెండు పోలియో చుక్కలు వేసి శాశ్వత అంగవైకల్యం నుండి కాపాడుకుందాం రెండు పోలియో చుక్కలు చిన్నారుల నిండు జీవితానికి భరోసా అన్నారు ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకుందాం సమాజం నుంచి పోలియోను శాశ్వతంగా నిర్మూలిద్దాం. అన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది చిన్నారులు పాల్గొన్నారు

## నంద్యాలలో 'మెగా-మార్ట్ సూపర్ మార్కెట్' మూడవ బ్రాంచ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్.





పల్లె వెలుగు నంద్యాల.

నంద్యాల పట్టణ ప్రజలకు నాణ్యమైన సరుకులను ఒకే చోట అందించాలనే లక్ష్యంతో టిటిడి రోడ్డులోని జి.వి. మాల్‌కు ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన "మెగా-మార్ట్ సూపర్ మార్కెట్" (3వ బ్రాంచ్) ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ముఖ్యఅతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి స్టోర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ నంద్యాల పట్టణం వేగంగా విస్తరిస్తున్న తరుణంలో, ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువులను, నాణ్యమైన బ్రాండెడ్ ఉత్పత్తులను ఒకే గొడుగు కిందకు తీసుకురావడం అభినందనీయమన్నారు. మెగా-మార్ట్ నిర్వాహకులు వినియోగదారుల నమ్మకాన్ని పొందుతూ తమ మూడవ బ్రాంచ్‌ను ప్రారంభించడం వారి సేవలకు నిదర్శనం అన్నారు. అత్యాధునిక వసతులు, విశాలమైన పార్కింగ్ మరియు కస్టమర్ ఫ్రెండ్లీ సర్వీస్‌తో ఈ సూపర్ మార్కెట్ ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెగా-మార్ట్ మేనేజ్మెంట్ ప్రతినిధులు నాగరాజు, హరి నారాయణ మరియు నంద్యాల మూలమట్టం చైర్మన్ పసుపులేటి నారాయణ మరియు టిడిపి నాయకులు మాజీ కౌన్సిలర్ కృపాకర్, కామిని మల్లికార్జున, అశోక్, జోసఫ్, మిద్దె ఉసేని, జైలాన్, ప్రదీప్, జార్జ్, శరత్, గోవింద నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజమే లక్ష్యం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 21:

జాతీయ పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం మేరకు వైద్య సిబ్బంది ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేయడంలో పాలుపంచుకున్నారు. జీరో నుండి ఐదు సంవత్సరముల వయసు పిల్లలందరినీ ఒక సర్వే ప్రకారం ముందుగానే గుర్తించారు. బండి ఆత్మకూరులోని ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం పరిధిలో 3033 మంది పిల్లలు ఉన్నట్లుగా గుర్తించడం జరిగిందని వైద్యాధికారులు భావన రెడ్డి,సవితలు పేర్కొన్నారు ఆరోగ్య కేంద్రం పరిధిలో 17 కేంద్రాలను ఏర్పాటు చేశారు నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 3069 మంది పిల్లలను గుర్తించగా 20 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వైద్యాధికారులు దినేష్ కుమార్ సమీరా లు పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో సంత జూటూరు లింగాపురం గాలి చెన్నయ్యపాలెం నెమళ్ళ కుంట ప్రాంతాలలో వైద్యాధికారి దినేష్ కుమార్ సందర్శించి పిల్లలకు పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవితో పాటు, వైద్య సిబ్బంది వెంకటరమణ విజయలక్ష్మి పాల్గొన్నారు. ఎన్ సి డి సి డి రాష్ట్ర బాల స్వస్థ కార్యక్రమం ప్రోగ్రాం అధికారి కాంతారావు నాయక్ బండి ఆత్మకూర్ పెద్దదేవళాపురం గ్రామాలలో పర్యటించి పిల్లలకు పోలియో చుక్కలను వేశారు. ఈ కార్యక్రమంలో తప్పిపోయిన పిల్లలందరికీ 22, 23 తేదీలలో ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ఇంటింటా తిరిగి పోలియో చుక్కలు వేస్తారని ప్రోగ్రాం అధికారి కాంతారావు నాయక్ తెలిపారు. వైద్యాధికారి భావన రెడ్డి గ్రామాలలో పరిస్థితి పర్యటించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని సమీక్షించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. నారాయణాపురం నెమళ్ల కుంట చెంచుగూడెం లలో అటవీ శాఖకు చెందిన సిబ్బంది పాల్గొని పోలియో చుక్కల కార్యక్రమానికి సహకారం అందించారు. అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు పల్స్ పోలియో కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. బండి ఆత్మకూరు ఆరోగ్య కేంద్రం పరిధిలో 3033 మంది పిల్లలు ఉండగా 2,942 మంది పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించడం జరిగిందని వైద్యాధికారి భావనా రెడ్డి పేర్కొన్నారు. నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 3 069 మంది పిల్లలకు గాను 2865 మంది పిల్లలకు టీకాలు వేయడం జరిగిందని 93 శాతం పోలియో కార్యక్రమం జరిగిందని వైద్యాధికారి దినేష్ కుమార్ వివరించారు

# కమిషనర్ చాంద్ బాడ వైపు చూడండి.









## బ్రదర్ మసీద్ దగ్గర కచర వేయకుండా అరికట్టండి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలోని స్థానిక చాంద్ బాడ బదర్ మసీద్ దగ్గర కచర వేయకుండా అరికట్టండి మహాప్రభో, ప్రజల ఆరోగ్యాలతో ఆడుకోవద్దని అంటూ చాంద్ బాడ ప్రజలు కమిషనర్ ను వేడుకుంటున్నారు. స్వఛభారత్, స్వఛ్ఛ ఆంధ్ర అనే పదంతో నంద్యాల జిల్లాను సుందరవనంగ చేసి ముందుకు తీసుకువెళ్తానని కమిషనర్ చెప్పిన మాటలు ఏమాత్రం ఆచరణాలో లేవని కాగితాలకే పరిమితమయ్యాయని పలువురు వార్డు ప్రజలు విమర్శించుకుంటున్నారు. చాంద్ బాడ నంద్యాల నడిబొడ్డులోనే కచర ఎక్కడ చూసినా పేరుకుపోయిందని నంద్యాలలో మారుమూల ప్రాంత విషయంలో ఏ మాత్రం ఉంటుందో దీన్నిబట్టి ప్రజలకు మున్సిపల్ అధికారులకు అర్థం అయిపోతుందని ప్రజలు వాపోతున్నారు. చాంద్ బాడాలో వేస్తున్న కచర విషయంపై అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా అక్కడ కచర వెయ్యకుండా నివారించడంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని వార్డు ప్రజలు వాపోతున్నారు. చాంద్ బాడ బ్రదర్ మసీదు దగ్గర ఎక్కడి ఎక్కడో నుండి ప్రజలు బ్రదర్ మసీదు వద్దకు తెచ్చి కచర వేస్తున్నారని, అక్కడ వేస్తున్న కచరతో దోమలు అధికమై ఆ ఏరియాలో ఉన్న ప్రజలకు కంటిమీద కునుకు లేదని, ఇబ్బందులకు అవస్థల గురి అవుతున్న విషయం మున్సిపల్ అధికారులకు తెలిసినప్పటికీ కూడా తెలియనట్లు నటిస్తున్నారని, కచర అక్కడ వేయకుండా నివారించడంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు అధికారులు పూర్తిగా విఫలమయ్యారని వీధి ప్రజలు వాపోతున్నారు. ఏదేమైనా జిల్లా అధికారుల స్పందించి చాంద్ బాడ బదర్ మసీదు వద్ద వేస్తున్న కచర నివారించి ప్రజలపై విజృంభిస్తున్న దోమలను అరికట్టి వారి వార్డు ప్రజల ఆరోగ్యాలతో ఆడుకోవద్దని, వార్డు ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని వార్డు ప్రజలు వేడుకుంటున్నారు.

# నంద్యాల 4వ వార్డు లో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలోని స్థానిక 4వ వార్డు పరిధిలోని పీపుల్స్ రిక్రియేషన్ క్లబ్ మరియు రవికిండర్ గార్డెన్ స్కూల్ నందు ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నేటి చిన్నారుల ఆరోగ్యంపైనే ఆధారపడి ఉంటుందని . పోలియో మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రతి తల్లిదండ్రులు భాగస్వాములు కావాలన్నారు. ఐదేళ్లలోపు వయస్సున్న ప్రతి బిడ్డకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారిని అంగవైకల్యం బారి నుండి రక్షించుకోవాలని. గతంలో ఎందరో ఈ వ్యాధి వల్ల



ఇబ్బందులు పడ్డారని, అటువంటి పరిస్థితి మళ్ళీ రాకూడదని ఆయన ఆకాంక్షించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం కులమతాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి" అని ఆయన పిలుపునిచ్చారు. పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు



వేయించాలని ఫయాజ్ కోరారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రంగప్రసాద్, 4 వార్డ్ టీడీపీ ఇంచార్జి షేక్ మజీద్, టీడీపీ బూత్ ఇన్చార్జ్ ఖాజా హుస్సేన్ , నాగనంద్, సోహైల్, షఫియుల్లా, ఖాదర్ బాషా, కలాం మరియు నవనంది రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# పరివర్తన లైఫ్ సెంటర్ నందు ఘనంగా జనహృదయనేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు.

**ముఖ్యఅతిథిగలుగా హాజరైన మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జనహృదయనేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నంద్యాల పట్టణం ఎస్సార్బీసీ కాలనీ సమీపంలోని పరివర్తన లైఫ్ సెంటర్ నందు వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ బాష ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష ముఖ్యఅతిథిగా హాజరై పరివర్తన లైఫ్ సెంటర్ నందు ఉన్న చిన్నారులచేత క్లేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం వారికి నూతన దుస్తులను, బెడ్లను, ప్రత్యేక బహుమతులను అందజేసి ప్రేమవిందును ఏర్పాటు



చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేశం సుధాకర్ రెడ్డి, నంద్యాల జిల్లా మేధావుల విభాగం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, మాజీ కౌన్సిలర్ జాకీర్ హుసేన్, వైసీపీ నాయకులు, పరివర్తన లైవ్ సెంటర్ నిర్వాహకుడు అబ్రహాం లింకన్ పాల్గొన్నారు. జన హృదయనేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిండు నూరేళ్లు జీవించాలని, మళ్లీ రాష్ట్ర సీఎంగా





చూడాలని వారు ఆకాంక్షించారు.

## నంద్యాల జిల్లా మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎం ఎస్ పి) జిల్లా అధ్యక్షుడుగా భాష పోగుల ధరగయ్య మాదిగ నియామకం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



ఎమ్మార్పీఎఫ్ అనుబంధ విభాగమైన మహాజన సోషలిస్ట్ పార్టీకి నంద్యాల జిల్లా అధ్యక్షులుగా భాష పోగుల ధరగయ్య మాదిగను నియమిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు డా మున్నంగి నాగరాజు మాదిగ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా అత్యవసర జూమ్ సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నంద్యాల జిల్లాలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల సమస్త గల నిర్మాణాలు అలాగే దళిత పీడిత వర్గాల ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటాలు ధర్గయ్య మాదిగ నేతృత్వంలో జరుగుతాయని తెలిపారు. నంద్యాల జిల్లాలో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ధర్గయ్య మాదిగ ముందుకు తీసుకు వెళ్ళేందుకు నిజాయితీ, నిబద్దత, చిత్తశుద్ధితో ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి అధ్యక్షుడి స్థాయి వరకు క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా ధర్గయ్య మాదిగ ఎదిగారన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వములో జరిగిన వర్గీకరణ ఉద్యమంలో భాష పోగుల ధర్గయ్య మాదిగ నంద్యాల జిల్లాలో అత్యంత క్రియాశీలక పాత్ర పోషించినందుకుగాను ఈ పదవి దక్కినట్లు తెలియజేశారు. భాష పోగుల ధర్గయ్య మాదిగ నియామకం విషయములో ఎం ఎస్ పి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డా వై కే విశ్వనాథ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ లు పేరును చూపించగా ఎం.ఎస్.పి జాతీయ నాయకులు గుండాల ఈశ్వరయ్య మాదిగ మిగతా సభ్యులు తమ మద్దతును తెలియజేశారు. ఈయన నియామకం పట్ల ఎం ఎస్ పి జాతీయ నాయకులు చిలక రాబిన్ సన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శివ నారాయణ మాదిగ, మాదిగ విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు బైకాటి బెనర్జీ మాదిగ, మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ నాయకులు బుచ్చల నరసింహులు మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కోళ్ళ కళ్యాణ్ మాదిగ, మాదిగ విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షులు అనిల్ మాదిగ, మాదిగ ఉద్యోగుల సమైక్య జిల్లా అధ్యక్షులు నాగశేషులు, నరసింహులు మాదిగలు హర్షం వ్యక్తం చేశారు.

## మదరస తాలిముద్దీన్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న 38వ వార్డు టీడీపీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలోని స్థానిక 38వ వార్డు నందమూరి నగర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన మదరస తాలిముద్దీన్ ప్రారంభం కార్యక్రమంలో వార్డు టీడీపీ ఇంచార్జ తాటికొండ బుగ్గరాముడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మా వార్డు నందు ఇలాంటి మదురసలు మరెన్నో స్థాపించాలని అదేవిధంగా చిన్నపిల్లలకు పవిత్ర ఖురాన్ గురించి తెలియపరచి ఖురాన్ మొత్తం కూడా కంట పాటం అయ్యేలా చూడాలని ఆయన మదరస పెద్దలకు సూచించారు. అంతేకాక స్థానిక న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎం డి. ఫరూక్ ఆధ్వర్యంలో మదురసలకు ఎలాంటి మౌలిక సదుపాయాలు కావాలన్న ఏర్పాటు చేపిస్తాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ముస్లిం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియర్ ఖలీల్,మదరస వ్యవస్థాపకులు గులాం బాషా,తాటికొండ మహేష్ బాబు మరియు మౌలానాలు హాఫీ సాహెబ్ మరియు ముస్లిం మత పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాటతప్పని, మడమతిప్పని ధీశాలి వైఎస్ జగన్మోహన్ రెడ్డి.



పల్లె వెలుగు:మాటతప్పని మడమతిప్పని ధీశాలి వైఎస్ జగన్మోహనరెడ్డి. 32ఏళ్ళకే కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రచారం. 37ఏళ్ళకే ఎంపీగా గెలుపు. 37ఏళ్ళకే తండ్రిమరణం. 38ఏళ్ళకే అత్యధిక మెజారిటీతో కడప ఎంపీగా 5,45,043 ఓట్లతో గెలుపు. 39 ఏళ్ళకే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించారు. 40 ఏళ్ళకే కాంగ్రెస్ పార్టీని ఎదిరించినందుకు 16నెలల జైలుశిక్ష. 42 ఏళ్ళకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రతిపక్ష నాయకుడు. కేవలం 20శాతం ఓట్లతో ఓటమి. 45ఏళ్ళకే 3648 కిలోమీటర్ల పాదయాత్ర. 47ఏళ్ళకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి. 52ఏళ్ళకే ఎన్నకల్లో ఓటమి. మూడుపార్టీలతో ఢీ. 53ఏళ్ళకే ప్రజల తరుపున పోరాడుతూ ప్రజలకోసం నిలబడుతున్న జననేత.

# నంద్యాలలో మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి నివాసంలో ఘనంగా జననేత జగనన్న జన్మదిన వేడుకలు

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాలలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జననేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, వైసిపి నేతలు, కార్యకర్తలు అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది. జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి రక్తదాన శిబిరం, ఐ బ్యాంకు ను ఏర్పాటు చేశారు వైసీపీ అభిమానులు స్వఛరేదంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు .ఈ సందఠరేగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ మాట్లాడుతూ... జననేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం రాష్ట్ర ప్రజలకు పండుగ దినం అని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న కాలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనేక జనహిత సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో కొలువైన జననేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం ప్రతి ఇంటిలోని పేద, బడుగు వర్గాలకు పండుగ దినంగా భావించి సంతోషంగా వేడుకలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. వేడుకల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.







నంద్యాలలో రక్తదాన శిబిరాలు, ఐ బ్యాంక్, ఏర్పాటు చేయడం తో కార్యకర్తలు అభిమానులు స్వఛరేదంగా రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మరోసారి రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం జగనన్న అధికారం చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి దేశం సుధాకర్ రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి పిపి మధుసూదన్ రెడ్డి, వైసిపి రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కల్లూరు రామలింగారెడ్డి రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి శశికళ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ మాబన్నిసా, వైసిపి సీనియర్ నాయకులు ప్రహ్లాద రెడ్డి, రామ సుబ్బారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, లీగల్ సెల్ అధ్యక్షుడు రామసుబ్బయ్య మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, నంద్యాల జిల్లా కమిటీ సభ్యులు మరియు అసెంబ్లీ కమిటీ సభ్యులు కౌన్సిలర్స్, కోఆప్షన్ సభ్యులు వార్డు ఇన్చార్జిలు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎం ఎస్ పి) జిల్లా అధ్యక్షుడుగా భాష పోగుల ధరగయ్య మాదిగ నియామకం.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ఎమ్మార్పీఎఫ్ అనుబంధ విభాగమైన మహాజన సోషలిస్ట్ పార్టీకి నంద్యాల జిల్లా అధ్యక్షులుగా భాష పోగుల ధరగయ్య మాదిగను నియమిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు డా మున్నంగి నాగరాజు మాదిగ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా అత్యవసర జూమ్ సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక ృష? మాదిగ నిర?యం తీసుకున్నట్లు తెలిపారు. నంద్యాల జిల్లాలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల సమస్త గల నిర్మాణాలు అలాగే దళిత పీడిత వర్గాల ప్రజల సమస్యలపై రాజీలేని పోరాటాలు ధర్గయ్య మాదిగ నేత ృత్వంలో జరుగుతాయని తెలిపారు. నంద్యాల జిల్లాలో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ధర్గయ్య మాదిగ ముందుకు తీసుకు వెళ్ళేందుకు నిజాయితీ, నిబద్దత, చిత్తశుద్ధితో ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో



గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి అధ్యక్షుడి స్థాయి వరకు క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా ధర్గయ్య మాదిగ ఎదిగారన్నారు. మందక ృష? మాదిగ నాయకత్వములో జరిగిన వర్గీకరణ ఉద్యమంలో భాష పోగుల ధర్గయ్య మాదిగ నంద్యాల జిల్లాలో అత్యంత క్రియాశీలక పాత్ర పోషించినందుకుగాను ఈ పదవి దక్కినట్లు తెలియజేశారు. భాష పోగుల ధర్గయ్య మాదిగ నియామకం విషయములో ఎం ఎస్ పి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డా వై కే విశ్వనాథ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ లు పేరును చూపించగా ఎం.ఎస్.పి జాతీయ నాయకులు గుండాల ఈశ్వరయ్య మాదిగ మిగతా సభ్యులు తమ మద్దతును తెలియజేశారు. ఈయన నియామకం పట్ల ఎం ఎస్ పి జాతీయ నాయకులు చిలక రాబిన్ సన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శివ నారాయణ మాదిగ, మాదిగ విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు బైకాటి బెనర్జీ మాదిగ, మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ నాయకులు బుచ్చల నరసింహులు మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కోళ్ళ కళ్యాణ్ మాదిగ, మాదిగ విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షులు అనిల్ మాదిగ, మాదిగ ఉద్యోగుల సమైక్య జిల్లా అధ్యక్షులు నాగశేషులు, నరసింహులు మాదిగలు హర్షం వ్యక్తం చేశారు.

## దివ్యాంగులకు నంద్యాల లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమం.

**నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహణ.**

**లయన్స్ క్లబ్ సభ్యులు కశెట్టి వేణుమాధవ్,కశెట్టి చంద్రశేఖర్, శిరిగిరి రమేష్ ల సౌజన్యంతో ఇద్దరికీ వినికిడి యంత్రాలు, ఒక చక్రాల కుర్చీ పంపిణీ.**

పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల లయన్స్ క్లబ్ సహకారంతో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సంఘం కార్యాలయంలో సేవా కార్యక్రమం నిర్వహించారు.

లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు కశెట్టి వేణుమాధవ్,కశెట్టి చంద్రశేఖర్, శిరిగిరి రమేష్ ల సౌజన్యంతో ఇద్దరికీ వినికిడి యంత్రాలు, ఒక చక్రాల కుర్చీ పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష?, అధ్యక్షులు రమణయ్య మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ గత పాతిక సంవత్సరాలుగా దివ్యాంగులకు





నిరంతర సహకారం కొనసాగిస్తున్నారని అభినందించారు. దాతలు మాట్లాడుతూ దివ్యాంగుల సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు.

ఈ సందఠరేగా దాతలు కశెట్టి వేణుమాధవ్,కశెట్టి చంద్రశేఖర్, శిరిగిరి రమేష్ లను నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం తరపున శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, జోనల్ చైర్మన్ నిజాముద్దీన్, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పీ.వి. రమణయ్య, కార్యాలయ కార్యదర్శి మధు, నిర్వాహక కార్యదర్శి వీరభరతుడు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రెండు పోలియో చుక్కలు చిన్నారుల జీవితాలకు భరోసా

దొర్నిపాడు డిసెంబర్ 21 పల్లె వెలుగు న్యూస్

దొర్నిపాడుమండలంలోనిపరిసర గ్రామాలలో ఆదివారంపోలియో చుక్కల కార్యక్రమం ఉదయం ఏడు గంటల నుంచి ప్రారంభం అయినది %శీ% స%శీ% నుండి 5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేశారు మండలంలోని గుండుపాపల గ్రామంలో గ్రామ సర్పంచి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పిల్లలకు



పోలియో చుక్కలు వేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం పిల్లలకురెండు పోలియో చుక్కలు వేసి శాశ్వత అంగవైకల్యం నుండి కాపాడుకుందాం రెండు పోలియో చుక్కలు చిన్నారుల నిండు జీవితానికి భరోసా అన్నారు ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకుందాం సమాజం నుంచి పోలియోను శాశ్వతంగా నిర్మూలిద్దాం. అన్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది చిన్నారులు పాల్గొన్నారు

## ఎస్ఐని కలిసిన వైఎస్సార్సీపీనాయకులు



ఎస్ఐ శ్రీకాంత్ కు స్వీట్లు అందజేస్తున్న వైఎస్సార్సీపీ కార్యకర్తలు

దొర్నిపాడు డిసెంబర్ 21

పల్లె వెలుగు న్యూస్

స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్,ఐ, శ్రీకాంత్ నూతనంగా బాధ్యతలు చేపట్టారు, ఆయనను గౌరవపూర్వకంగా కలిసేందుకుసొసైటీ మాజీ ప్రెసిడెంట్ భూమా చెంచిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ నాయకులు గుండుపాపల సింగిల్ విండోఅధ్యక్షుడు గోపవరం కాశీ విశ్వనాథ్ రెడ్డి ఉప సర్పంచ్ రమణ,కార్యకర్తలు ఆదివారం కలిశారు. ఈసందరరేగా వారు మాట్లాడుతూ శాంతిభద్రతంలో భాగంగా దొర్నిపాడు గ్రామంలో ప్రతిమంగళవారం సంతరోజు ట్రాఫిక్ ఉందని అలాగే పొలాల గట్ల వెంట మద్యం సేవించి సీసాలు అక్కడే వేస్తుండంతో రైతులు ఇబ్బంది పడుతునట్లు ఎస్,ఐ,ద ృష్టికి తీసుక వచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు దూదేకుల బాల ఉసేని, పుల్లారెడ్డి, వాహబ్, మనోహర్రెడ్డి, వెంకటసుబ్బనాయుడు. వలి, మైనుద్దీన్, బాషా, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు నగరపాలక సంస్థలో ‘ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక’




**- ఉదయం 11 గంటల నుంచి అర్జీల స్వీకరణ - ప్రజలు సమస్యలను విన్నవించుకోవచ్చు: అదనపు కమిషనర్ ఆర్‌జివి క ృష?**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సోమవారం ‘ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక’ (%ూ+=ూ%) కార్యక్రమం నిర్వహించనున్నట్లు అదనపు కమిషనర్ ఆర్‌జివి క ృష? ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఉదయం 11:00 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు.

నగరవాసులు తమ కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాల నిర్వహణ, పరిశుభ్రత వంటి ప్రజా సమస్యలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులను అందజేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థకు చెందిన అన్ని విభాగాల అధికారులు పాల్గొని ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరిస్తారని తెలిపారు.

వెబ్‌సైట్ ద్వారా పురోగతి పరిశీలన:

స్వీకరించిన ప్రతి ఫిర్యాదును వెంటనే సంబంధిత అధికారులకు పంపి, నిరీ?త గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అదనపు కమిషనర్ స్పష్టం చేశారు. బాధితులు తమ ఫిర్యాదు ఏ దశలో ఉందో %ట్ప్రజూం://వీవవఎశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ% వెబ్‌సైట్ ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని ఆయన వివరించారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సిపిఐ శత జయంతి ఉత్సవాలనుఘనంగా జరుపుకుందాం

గూడూరుపల్లెవెలుగు డిసెంబర్ 21





నిరుపేద ప్రజలకోసం, కార్మిక హక్కులకోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోన్న భారత కమ్యూనిస్ట్ పార్టీ ఈ నెల 26 నాటికీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకొందని, సిపిఐ శత జయంతి ఉత్సవాలను ఈనెల 26న గూడూరు పట్టణంలో ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి క ృష?, డి శేష్ కుమార్ లు అన్నారు. గూడూరు పట్టణంలో ఆదివారం సిపిఐ మండల కార్యదర్శి బీడీల శ్రీనివాసులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ నిరుపేదల కోసమే సిపిఐ పార్టీ వంద సంవత్సరాలుగా ఉద్యమాలను నడిపిందన్నరు. భూమికోసం, భుక్తి కోసం అనేక అనేక పోరాటాలు నిర్వహించి నిరుపేదలకు వేలాది ఎకరాలను పంచిన ఘన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందని అన్నారు. భూస్వాములకు పెత్తందారులకు వ్యతిరేకంగా కూలి,నాలి బడుగు బలహీన వర్గాలను కలుపుకొని పోరాటాలు నిర్వహించి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నిలబడి దేశ వ్యాప్తంగా వేల ఎకరాల ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పంచిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని వారు కొనియాడారు. తిండైనా పెట్టండి - జైల్లోనైనా పెట్టండి అని అనేక పోరాటాలు జరిపిన సిపిఐ పార్టీ యూపీఏ 1 హయాంలో 2004 ఎన్నికల్లో పేద ప్రజలు కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులకు అండగా నిలిచి 62 మంది పార్లమెంట్ సభ్యులను గెలిపించారని తెలిపారు. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి గా కా చతురశ్రామీనన్, కేంద్ర హోం శాఖ భాధ్యతలు కా ఇంద్రజిత్ గుప్తా స్వీకరించిన సమయంలో పార్లమెంట్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి దేశంలోనే కూలీలందరికీ పనికల్పించారని చెప్పారు.అటువంటి ఘన చరిత్ర కలిగిన సీపీఐ పార్టీ భారతదేశంలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని నూట ఒక సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందరరేగా సిపిఐ పార్టీ శత జయంతి ఉత్సవాలను డిసెంబర్ 26న వాడ,గ్రామ, పట్టణ, మండల, నియోజకవర్గ కేంద్రాల్లో సిపిఐ పార్టీ జెండా ఎగరవేసి ఘనంగా జరుపుకుందామని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్థానిక సిపిఐ నాయకులు ఓబులేసు, ఆటో బాలు,విగ్నేష్,అంజి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు, ఆ తర్వాత గూడూరు పోలీస్ స్టేషన్లో నూతనంగావచ్చినటువంటి ఎస్సై రాజ కులాయప్పను మర్యాదపూర్వకంగా కలిసి పూలదండతో సత్కరించారు

## వై,యస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు





### ఎమ్మెల్యే వై ,బాలనాగిరెడ్డి,,,,,
### జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి,,,,,

మంత్రాలయం పల్లె వెలుగు డిసెంబర్ 21

మంత్రాలయం మండలం రాంపురం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆధ్వర్యంలో కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి అధ్యక్షతన జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రాలయం నియోజకవర్గ నాలుగు మండలాల



ఇన్చార్జ్ లు,పలు గ్రామాల సర్పంచ్ లు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# చారిత్రక ప్రాశస్తి కల్గిన గ్రామం

రాంపురం.

-నేటికీ పూజలందుకుంటున్న శ్రీరాముడు ప్రతిష్ఠించిన శివలింగం. -సంక్రాంతి కనుమరోజు రెడ్డి సోదరుల నేత ృత్వంలో రథోత్సవం

మంత్రాలయం డిసెంబరు21 (పల్లె వెలుగు) మంత్రాలయం మండల పరిధిలోని రాంపురం చారిత్రక ప్రశస్తి కల్గిన గ్రామం. త్రేతాయుగంలో సీతాన్వేషణలో శ్రీరాముడు అప్పటి దండకారణ్య ప్రాంతమైన తుంగభద్ర నదీతీరంలో వస్తూ ఓగ్రామానికి చేరుకున్నారు. అక్కడి సమీపంలోని తుంగభద్ర నదీతీరంలో పరమేశ్వరుని పూజ చేయటానికి సంకల్పించినట్లు తెలుస్తోంది. నది ఒడ్డున శివలింగాన్ని ప్రతిష్టించి పూజలు చేశారని పురాణాలు పేర్కొంటున్నాయి. అలా శ్రీరామచంద్రుడు ప్రతిష్టించి పూజలు చేశారని పురాణాలు పేర్కొంటున్నాయి. అలా శ్రీరామచంద్రుడు ప్రతిష్టించి పూజలు చేసిన శివలింగంశ్రీరామలింగేశ్వరుడు గా వాసిగాంచాడు. రాముడు నడయాడిన ఈగ్రామం కాలక్రమేణా రామాపురం అన్న పేరున స్థిరపడింది. అనంతరం రామాపురం రాంపురంగా రూపాంతరం చెందిందని రాంపురంలోని వయోవ ృద్దులు పేర్కొంటున్నారు. చారిత్రక విశిష్టత రాంపురం గ్రామ వయోవ ృద్ధుల కథనాల మేరకు.. రెడ్డి సోదరుల పూర్వీకులు వెంకమ్మ హయాంలో వీరికి పశుసంపద అధికంగా ఉండేదట. ఆపశువులలో ఒక ఆవు పాలు సరిగా ఇవ్వడం లేదని వెంకమ్మ



పశువుల కాపరిని మందలించిందిదట. దీంతో మరుసటి రోజున పశువులు మేపడానికి వెళ్ళిన పశువుల కాపరి పాలివ్వని ఆవునే గమనించడం మొదలు పెట్టాడు. సాయం సమయంలో గడ్డి మేస్తున్న సదరు ఆవు ఉన్నట్టుండి మందనుంచి జారుకోవడం గమనించిన పశువుల కాపరి దాన్నే అనుసరిస్తూ వెళ్ళడం జరిగింది. అడవిలో ఒకచోట ఒక పుట్టపై ఆవు నిలబడి పాలధారలను పుట్టలోకి కురుపిస్తుండటం చూసిన పశువుల కాపరి ఆశ్చర్య చకితుడై జరిగిన విషయాన్ని యజమానురాలు వెంకమ్మకు వివరించాడు. ఇది విన్న వెంకమ్మ తన బంధువైన శివరామిరెడ్డితో కలిసి అడవిలోని పుట్ట సమీపానికి చేరుకొని పుట్టను తవ్వించారు. పుట్టనుంచి శివలింగం బయటపడింది. పుట్టను తవ్వుతున్నపుడు గుణపం దెబ్బ తాకడంతో శివలింగం నొక్కుపడింది. ఆనొక్కు ఇప్పటికీ శివలింగంపై కనిపిస్తోంది. అలా పుట్టనుండి దొరికిన శివలింగానికి ఆలయం నిర్మించి పూజలు చేయడం ప్రారంభించారు. అలా అనువంశికంగా వస్తున్న ఆచారాన్ని వెంకమ్మ కుటుంబ సభ్యులైన రాంపురం రెడ్డి సోదరులు కొనసాగిస్తూ వస్తున్నారు. శ్రీరామలింగేశ్వర స్వామి రథోత్సవాన్ని సంక్రాంతి మరుసటి రోజు కనుమ(కరి) పండుగనాడు నిర్వహించడం ఆచారంగా వస్తోంది. కన్నుల పండుగలా శ్రీరామలింగేశ్వర స్వామి రథోత్సవం. ఇప్పటికే ఆలయ నిర్వాహకులు శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో దేవతారాధన, గోపుర కలశ విసర్జించిన తర్వాత మంగళకార్యం నిర్వహించి కలశం ప్రతిష్టించి అన్న సంతర్పన చేయటం జరుగుతుంది. దేవతా మూర్తుల ఊరేగింపు నిర్వహించి తుంగాతీరంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తారు. సంక్రాంతి రోజును పురస్కరించుకొని పుష్యకాల ముహూర్తంలో ఆదిదంపతులైన పార్వతీ పరమేశ్వరులకు వేదపండితులు వేదమంత్రో క్షారణల నడుమ మాంగళ్య ధారణ నిర్వహించ బడుతుంది.కనుమపండుగ సందరరేగా రాంపురం రెడ్డి సోదరుల నేత ృత్వంలో సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరుగంటల మద్య అభిమానుల కోలాహలం మద్య మంగళవాయిద్యాల నడుమ మహారథోత్సవం వైభవంగా జరుగుతుంది. మంత్రాలయం నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల నుంచి రెడ్డి సోదరుల అభిమానులు తండోప తండాలుగా రాంపురంకు వస్తుండటంతో ఆగ్రామం కిటకిటలాడుతుంది.

## ఘనంగా జననేత జగన్ జన్మదిన వేడుకలు





దొర్నిపాడుడిసెంబర్ 21 పల్లె వెలుగు న్యూస్

మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో ఆదివారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జననేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల వైసిపి,నాయకులు సింగిల్ విండో అధ్యక్షుడు భూమా చెంచిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందరరేగా వారు మాట్లాడుతూ

నమ్మకానికి నిలువుటద్దంమాట తప్పని మనస్తత్వం

రాజకీయాల్లో నవశకాన్ని లిఖించి, పేదల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న జననేత, మా ప్రియతమ నాయకులు వైయస్ జగన్ అన్నారు, వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు, అనంతరం కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మిఠాయిలుపంచి సంబరాలు చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు పి విషు?వర్ధన్ రెడ్డి,మనోహర్ రెడ్డి, లక్ష్మి రెడ్డి, సుధాకర్ యాదవ్, కిష్టయ్య, చంద్రశేఖర్ రెడ్డి రాజు ఎంఆర్పి రాంప్రసాద్ శాంతయ్య వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## హుండి పగలగొడదాం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు డిసెంబర్ 21:







బండి ఆత్మకూరులోని చౌడేశ్వరి దేవాలయానికి సంబంధించి భక్తులు వేస్తున్న కానుకలకు సంబంధించి హుండిని పగలగొట్టాలని నిర?యించారు. ఆదివారం సాయంత్రం తొగట వీర క్షత్రియ కులానికి సంబంధించిన కొందరు భక్తులు ఆలయంలో ఒక సమావేశాన్ని నిర్వహించారు. గత కొద్దికాలం నుండి చౌడేశ్వరి దేవాలయానికి సంబంధించి నిర్వహణ విషయంలో వివాదాలు తలెత్తుతున్నాయి. ఆలయానికి ఎలాంటి కమిటీ లేనప్పటికీ కొందరు పెద్దల కబంధహస్తాల్లో పడి ఆలయనిర్వాన నలిగిపోతోంది గుడికి సంబంధించి ఎలాంటి లెక్కలు పక్కలు లేవు. ఆలయానికి సంబంధించి గతంలో ఎనిమిది ఎకరాలు భూములు ఉన్నప్పటికీ ప్రస్తుతం నాలుగు ఎకరాలకు చేరింది. మాన్యం భూములకు సంబంధించి కౌలు డబ్బులు ఏమవుతున్నాయో ఎవరికీ అంతు పట్టడం లేదు. గుడి పూజారి చౌడయ్యకు జీతాలు చెల్లించే విషయంలో వివాదం చెలరేగడంతో చౌడేశ్వరి ఆలయం రచ్చకెక్కింది. ఇదే విషయంపై ఆలయ పూజారి పెద్దమనుషలను పలుమార్లు ప్రశ్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో రెండు నెలల క్రితం ఆలయ హుండీకి మూడు తాళాలు వేయడం చర్చకు దారి తీసింది. హుండికి మూడు తాళాలు నిర్వాహకులు వేయడంతో ఆలయ పూజారి చౌడయ్య కూడా ఉండికి మరో మూడు తాళాలు వేశారు. ఈ విషయంపైనే ఆదివారం సాయంత్రం ఆలయంలో సమావేశం నిర్వహిస్తామని ముందుగానే తొగట వీర క్షత్రియ కులస్తులందరికీ సమాచారం అందించారు. సమావేశానికి నిర్వాహకులు గైర్హాజరు కావడంతో వచ్చిన కాస్త మందితోనే సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ నిర్వహణపై పలువురు చర్చించారు. పెద్దల సమక్షంలో హుం డిని పగలగొట్టి హుండీలో ఉన్న సొమ్మును ప్రజలకు తెలపాలని నిర?యించుకున్నారు. ఆలయానికి కొత్తగా కమిటీని ఏర్పాటు చేసి చౌడేశ్వరి ఆలయాన్ని నిర్వహించాలని సమావేశంలో తీర్మానించుకున్నారు..

## ఓర్వకల్ మండలం లో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు %డ% పాణ్యం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఓర్వకల్ మండల కేంద్రంలో జగనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందరరేగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్.డాక్టర్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, అనంతరం జగనన్న జన్మదిన సందర్భంగా భారీ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీదివేముల ప్రభాకర్ రెడ్డి, వైస్సార్సీపీ నాయకుడు కాశీ రెడ్డి విష?వర్ధన్ రెడ్డి, %గ్రూజ% రంగనాథ్ గౌడ్, %వీరా% తిప్పన్న, ఓర్వకల్ మండల %వీూజ% లు, ఓర్వకల్ గ్రామం %డ% మండలానికి చెందిన ప్రజలు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జగనన్న అభిమానులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## నిరుద్యోగ యువతకు సువర? అవకాశం.

**పల్లె వెలుగు నంద్యాల.**



తెలుగు భాషలో మాట్లాడగల ప్రావీణ్యత, మంచి కమ్యూనికేషన్ స్కిల్స్, చక్కని నడవడిక కలిగిన అభ్యర్థులకు గుర్గావ్‌లోని వెరిటెక్స్ గ్రూప్లో లో కస్టమర్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు రామకృష? డిగ్రీ కళాశాల చైర్మన్ డాక్టర్ జి రామకృషా?రెడ్డి తెలిపారు.

జాబ్ మేళా స్థలంశ్రీ రామకృష? డిగ్రీ కళాశాల (అటానమస్), శ్రీనివాస నగర్, నంద్యాలలో తేదీ 22/12/2025 సమయం 9.00 గంటలకు నిర్వహిస్తారు అన్నారు. వేతనం నెలకు రూ.22,000/- ం బోనసులు

మరియు పోవుట కొరకు రవాణా ఖర్చులు సంస్థ వారే భరిస్తారని తెలిపారు. కావున అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల చైర్మన్ డా. జి. రామకృష? రెడ్డి, ప్రిన్సిపాల్ కె.బి.వి. సుబ్బయ్య, ప్లేస్‌మెంట్ అధికారులు డా. యు.వి.ఎస్. కుమార్, సంపత్ కుమార్ తెలిపారు.

## రుద్రవరం మండలంలో విజయవంతంగా ముగిసిన పల్స్ పోలియో




**రుద్రవరం.పల్లె వెలుగు :**



రుద్రవరం మండల పరిధిలోని ఆలమూరు మరియు నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఆలమూరు పి.హెచ్.సి వైద్యాధికారులు డాక్టర్ అమర్నాథ్ రెడ్డి, డాక్టర్ నాగ శ్రీజ రెడ్డి పర్యవేక్షణలో సుమారు 95 శాతం మంది పిల్లలకు, అలాగే నరసాపురం పి.హెచ్.సి వైద్యాధికారులు డాక్టర్ బాబు, డాక్టర్ జయలక్ష్మి ఆధ్వర్యంలో 6 బూతుల ద్వారా సుమారు 98 శాతం మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు అధికారులు తెలిపారు. అనివార్య కారణాల వల్ల ఆదివారం చుక్కలు వేయించుకోలేకపోయిన చిన్నారుల కోసం సోమ, మంగళవారాల్లో వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి మిగిలిన వారికి కూడా చుక్కలు వేస్తారని, పిల్లల భవిష్యత్తు దృష్ట్యా పోలియో రహిత సమాజం కోసం 5 ఏళ్ల లోపు పిల్లలందరికీ తల్లిదండ్రులు తప్పక టీకాలు వేయించాలని వైద్యులు కోరారు.

# ఘనంగా వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలు

గూడూరు పల్లెవెలుగు డిసెంబర్ 21

**కోడుమూరు నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్, కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో అట్టహాసంగా సంబరాలు**

**గూడురులో కంటి వైద్య శిబిరం ప్రారంభం**

కోడుమూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్, కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందరరేగా ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని డాక్టర్ ఆదిమూలపు సతీష్ తలపెట్టిన "ఏడాదంతా కంటి వైద్య శిబిరం" కార్యక్రమాన్ని గూడురు పట్టణంలో అధికారికంగా ప్రారంభించారు. ఈ శిబిరం ద్వారా నిరుపేదలు, వృద్ధులు, రైతులు ఉచిత కంటి పరీక్షలు చేయించుకోవడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందించనున్నారు. వైఎస్ జగన్ పాలనలో ఆరోగ్య



రంగానికి ఇచ్చిన ప్రాధాన్యతకు ఇది నిలువెత్తు నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు.. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, వైఎస్ జగన్ నాయకత్వంలోనే రాష్ట్రానికి మళ్లీ ప్రజాపాలన రావాలని ఆకాంక్షించారు.

అలాగే సి.బెళగల్ మండల కేంద్రంలో మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి మండల నాయకులు ఆధ్వర్యంలో భారీ ఊరేగింపు ర్యాలీలో జగనన్న జన్మదిన వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన పార్టీ జెండాలు ఎగురవేసి, కేక్ కట్ చేసి, పేదలకు ఆహార పంపిణీ, సేవా కార్యక్రమాలు చేపట్టారు. మహిళలు, యువత, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వైఎస్ జగన్ సంక్షేమ పాలనను గుర్తు చేసుకున్నారు. ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన నాయకుడు వైఎస్ జగన్ అని, ఆయన మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టే రోజు త్వరలోనే వస్తుందని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల కన్వీనర్లు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వేల మందితో ఘనంగా నిర్వహించిన నల్లేరు విశ్వనాథ రెడ్డి

**పోరుమామిళ్ల డిసెంబర్ 21 ( పల్లె వెలుగు)**

పోరుమామిళ్ల పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బద్వేలు నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన స్వగృహం నుంచి ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వరకు వేలాది కార్యకర్తలతో బాణాసంచా పేలుస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందరరేగా కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. నల్లేరు విశ్వనాథరెడ్డి స్వయంగా రక్తదానం చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. తదుపరి వేలాది కార్యకర్తలకు అన్నదానం ఏర్పాటు చేశారు.



ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకోవడం గర్వకారణమన్నారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన నాయకుడు జగన్మోహన్ రెడ్డేనని తెలిపారు. డీబీటీ ద్వారా కోట్ల రూపాయలను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేశారని చెప్పారు. ప్రజలకు గ్రామాల్లోనే సేవలు అందించాలనే ఉద్దేశంతో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.

తాను ప్రాణం పోయే వరకు వైయస్సార్ కుటుంబంతోనే ఉంటానని స్పష్టం చేశారు. పార్టీ మారుతున్నానన్న ప్రచారాలను కార్యకర్తలు నమ్మవద్దని కోరారు. కొందరి దుష్టశక్తుల వల్ల తాత్కాలిక ఇబ్బందులు వచ్చాయని, అవి త్వరలో తొలగి మంచి రోజులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి తమపై గట్టి నమ్మకం ఉంచారని, కార్యకర్తలు అధైర్యపడవద్దని పిలుపునిచ్చారు.

2029 ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వేలాది పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జగన్మోహన్ రెడ్డి 53వ పుట్టినరోజు వేడుకలు

## -రచ్చబండ గ్రామ కమిటీలు ఏకగ్రీవంగా ఎంపిక

**పోరుమామిళ్ల,డిసెంబర్ 21 (పల్లె వెలుగు)**

పోరుమామిళ్ల మండలం గానుగపెంట గ్రామపంచాయతీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 53వ పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా నూతనంగా ఎన్నుకోబడిన రచ్చబండ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి హాజరయ్యారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందరరేగా కేక్ కట్ చేశారు.

ఈ సందరరేగా పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. రైతులకు గిట్టుబాటు ధరలు లేక అవస్థలు పడుతున్నారని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ఆరోగ్యశ్రీ సరిగా అమలుకాక అనారోగ్యంతో బాధపడేవారు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు.



ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు, డాక్టర్ల కొరత తీవ్రమైందని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వంలో అమలైన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రస్తుతం కొనసాగడం లేదని, ఈ ప్రభుత్వం అప్పులు చేయడం తప్ప అభివృద్ధి చేయలేకపోతుందని అన్నారు. అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలమైందని, ఉద్యోగులు, కార్మికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని పేర్కొన్నారు.

ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని సర్వేలు చెబుతున్నాయని, జగన్మోహన్ రెడ్డి మళ్లీ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. దేశ విదేశాల్లోని తెలుగువారు జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజును ఘనంగా జరుపుకుంటుండటం ఆయనకు ఉన్న ప్రజాదరణకు నిదర్శనమని అన్నారు. దేశంలో మరే నాయకుడికి ఇంత ఆదరణ, క్రేజ్ లేదని నేషనల్ మీడియా, న్యూస్ పేపర్లు, రాజకీయ విశ్లేషకులు వెల్లడిస్తున్నారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు చవ్వావెంగల్ రెడ్డి, జి. చిన్న వీరభద్రుడు, వి. కృషా?రెడ్డి, వెంకటయ్య, కృష?య్య, జి. సుబ్బరాయుడు, ఏ. నాగమణి, నాయబ్, వెంకటసుబ్బయ్య, డాక్టర్ భాష, రసూల్, రజాక్, కళ్యాణ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రుద్రవరం లో ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు.



రుద్రవరం. పల్లె వెలుగు :

రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి పేదల పాలిట పెన్నిధి. సంక్షేమ సారధి. బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి జననేత.వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందరరేగా మండల కేంద్రం రుద్రవరంలోనిఅమ్మవారి శాల నాలుగు రోడ్ల కూడలిలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి ఆధ్వర్యంలోబాణసంచాలు పేల్చి. కేక్ కట్ చేసి వైఎస్ఆర్సిపి నాయకులు ఒకరికి ఒకరు తినిపించుకుంటూసంబరాలు జరుపుకున్నారు. పుట్టినరోజు సంబరాలకు

రుద్రవరం మండలం ప్రతి గ్రామం నుంచి వైఎస్ఆర్సిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండలఎంపీపీ మబ్బు బాలస్వామి, కొల్లం పుల్లయ్య ,టి లింగం దిన్నె హరి నారాయణ,జాకీర్ హుస్సేన్. నెంబర్ వన్ హుసేని. మాజీ జెడ్పిటిసి తెలుగు బాబు. బోయిలకుంట్ల చిన్న నాగన్న. అన్నలదాసు పెద్ద బాలన్న. ఆళ్లగడ్డ నియోజకవర్గం వైసీపీ ప్రచార విభాగ వింగు. నల్ల వాగుపల్లి ఖాదర్ బాషా, కోటకొండ సర్పంచ్ వెంకటేష్. ఆలమూరు పాణ్యం చంద్ర, పాణ్యం నాగేష్. జయరాముడు. ప్రభాకర్కోఆప్షన్ నెంబర్ మదర్. చంద్రారెడ్డి. మాబు హుస్సేన్. నల్ల వాగుపల్లె సాహెబ్ హుస్సేన్ కొల్లం కేసి నర్సింహులు, శివరామయ్య,ఆవుల నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్ పుట్టినరోజు సందరరేగా కర్నూలు సూర్య భగవాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు : మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

**పల్లె వెలుగు కర్నూల్ రిపోర్టర్ :**

ప్రజల గుండెల్లో ఆశల వెలుగులు నింపిన నేత, పేదల పక్షాన నిలిచిన సంక్షేమ సారథి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ కర్నూల్ లోని సూర్య భగవాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.జగనన్నకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుతూ హాలో 108 టెంకాయలు కొడుతూ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందరరేగా మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మమాట్లాడుతూ ప్రజాసంక్షేమమే లక్ష్యంగా, న్యాయం%--%సమానత్వం%--%సామాజిక భద్రతకు ప్రతిరూపంగా మీరు చేపట్టిన పాలన చిరస్మరణీయమైనది. ప్రజల కోసం అహర్నిశలు శ్రమించే మీ నాయకత్వం మరింత బలంగా నిలవాలని, జగనన్నకు భగవంతుడు ఆయురారోగ్యాలు, దీరాయుష్షు ప్రసాదించి ప్రజాసేవలో మరిన్ని విజయాలు అందించాలని మనసూార్తిగా కోరుకుంటూ,

ప్రజల ఆశీర్వాదంతో, ప్రజలే దేవుళ్లుగా భావించే మీ ప్రయాణం నిరంతరం విజయవంతంగా కొనసాగాలని మరొకసారి

జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ స్టూడెంట్ రాష్ట్ర కార్యదర్శి కటారుకొండ సాయికుమార్, రాష్ట్ర బీసీల నాయకులు ధనుంజయ ఆచారి, స్టూడెంట్ వింగ్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు ప్రశాంత్ మరియు వైఎస్ఆర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వై.యస్ జగన్మోహన్ రెడ్డి కి శుభాకాంక్షలు



బీసీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ నాగరాజు,,,,,

**నందవరం పల్లె వెలుగు డిసెంబర్ 21**

**నందవరం మండలంలో పొణకలదిన్నే గ్రామంలో పిల్లలు, పెద్దలు, మహిళలు కర్నూలు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగరాజు యాదవ్ , వెంకటేష్ యాదవ్ తిరుమల రెడ్డి , వెంకటేష్ , సత్యపాల్ రెడ్డి , వీరేష్, మలేష్ యాదవ్, తదితరులు కేక్ కట్ చేసి, సంబరాలు చేసుకున్నారు**

**ప్రజల కన్నీటిని తుడిచే చేతులు**

**%ప్రజల భవిష్యత్తుకు దారి చూపే నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డిమా నమ్మకం మా బలం మా మా నాయకుడు**

**జనహృదయనేత జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు**



## ప్రేమ – సేవే మార్గం.. క్రీస్తు చూపిన బాట సమాజానికి ఆదర్శం!

**బిషప్స్ హౌస్‌లో కన్నులపండువగా 'సెమీ క్రిస్మస్' సంబరాలు**

**ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, గిత్తా జయసూర్య, మేయర్ బి.వి. రామయ్య**

**ఐక్య వేదిక ద్వారా హక్కుల సాధనకే మా పోరాటం: బిషప్ గోరంట్ల జ్వాన్నేష్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

నగరంలోని నంద్యాల చెక్ పోస్ట్ వద్ద గల బిషప్స్ హౌస్ ఆదివారం ఆధ్యాత్మిక శోభతో పులకించిపోయింది. "ప్రేమను పంచడానికే పుట్టాం.. సేవ చేయడానికే ఉన్నాం" అనే నినాదంతో కర్నూలు డయాసిస్ బిషప్ గోరంట్ల జ్వాన్నేష్ నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాజకీయ ప్రముఖులు, క్రైస్తవ మత పెద్దలు పాల్గొని శాంతి సందేశాన్ని చాటారు.

క్రీస్తు ఆశయాలే ఊపిరిగా ముందుకు సాగాలి: గౌరు చరితారెడ్డి

పాణ్యం ఎమ్మెల్యే, నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. "ప్రేమ, సేవలే శ్వాసగా బ్రతికిన క్రీస్తు ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలి. సాటి మనిషిని ప్రేమించడం, తోటివారి తప్పులను మన్నించడం ద్వారానే నిజమైన మానవత్వం సిద్ధిస్తుంది. లోకరక్షకుడి బోధనలను కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి" అని పేర్కొన్నారు.

శత్రువును సైతం ప్రేమించే గొప్ప గుణం యేసు సొంతం: గిత్తా జయసూర్య



నందికొట్కూరు శాసనసభ్యులు గిత్తా జయసూర్య మాట్లాడుతూ.. ప్రస్తుత కలుషిత సమాజంలో బైబిల్ అందించే విలువలు ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. శత్రువును సైతం ప్రేమించగలగాలనే గొప్ప పాఠాన్ని యేసు మానవాళికి నేర్పారని, ఆ అడుగుజాడల్లో నడవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు.శతాబ్దాల సేవలు.. మరువలేని జ్ఞాపకాలు: మేయర్ బి.వి. రామయ్య

కర్నూలు నగర మేయర్ బి.వి. రామయ్య మాట్లాడుతూ.. క్రైస్తవ మిషనరీలు విద్యా, వైద్య రంగాల్లో చేసిన సేవలు అనన్య సామాన్యమని కొనియాడారు. వందల ఏళ్లుగా పేదలకు అండగా ఉంటూ, సమాజ పురోభివృద్ధిలో క్రైస్తవులు పోషిస్తున్న పాత్రను ఈ సమాజం ఎన్నటికీ మరువదని అన్నారు.

ప్రజాప్రతినిధులు – దైవ సేవకులు కలిసి నవ సమాజాన్ని నిర్మిద్దాం: బిషప్ జ్వాన్నేష్



సభకు అధ్యక్షత వహించిన కర్నూలు డయాసిస్ బిషప్ గోరంట్ల జ్వాన్నేష్ తన ప్రసంగంలో కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజాప్రతినిధులు, దైవ సేవకులు పరస్పర సహకారంతో పనిచేసినప్పుడే సమసమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. త్వరలోనే నగరంలోని అన్ని క్రైస్తవ సంఘాలను ఒకే గొడుగు కిందకు తెచ్చి 'ఐక్య వేదిక' ఏర్పాటు చేస్తామని, హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడుతామని ప్రకటించారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు:

క్రిస్మస్ పాటలకు చిన్నారులు, యువత చేసిన నృత్య ప్రదర్శనలు సభికులను మంత్రముగ్ధులను చేశాయి. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సయ్యద్ ఖలీద్, టీడీపీ ఇన్చార్జ్ ప్రభాకర్ యాదవ్, యువజన జేఏసీ చైర్మన్ బి.శ్రీరాములు, పలువురు ఫాదర్లు, సిస్టర్లు మరియు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మహిళ హత్య .

**ఒంటిమిట్ట పల్లె వెలుగు డిసెంబర్ 21:**



ఒంటిమిట్ట మండల పరిధిలోని గుంటికాడిపల్లి గ్రామానికి చెందిన రాజారెడ్డి కి చెందిన, గ్రామ శివారు లో ఉన్నటువంటి మామిడి తోటలో నాలుగు రోజుల కిందట రాజంపేటకు చెందినటువంటి యానాది రమణ మరియు అతని భార్య కలిసి మామిడి తోటలో మేము కాపలా ఉంటామని చెప్పి, గత నాలుగు రోజుల నుంచి రమణ మరియు అతని భార్య అక్కడే మామిడి తోటలో, గుడిసెలో ఉంటున్నారు. ఈ దినం ఉదయం సుమారు 11 సమయంలో మామిడి తోటలో గల గుడిసెలో రమణ యొక్క భార్య, ఎడమ చేతి పైన మరియు పిరుదుల పైన కందుడు గాయాలతోఎడమ చేతి జబ్బలమీద వద్ద రక్త గాయాలతో మంచం పైన బట్టలు లేకుండా చనిపోయి ఉన్నది. సదరు రమణ యొక్క భార్య( మృతురాలు) పేరు వివరాలు తెలియ రాలేదు, రమణ కూడా అక్కడ నుంచి పారిపోయినాడు.గుడికాడి పల్లి వీఆర్వో శ్రీనివాస్ యొక్క ఫిర్యాదు మేరకు, హత్య కేసు నమోదు చేయడమైనది ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారాజు తెలియజేశారు.

## సిరివెళ్ల మండలంలో అంబరాన్నిఅంటిన మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు..... భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. వైసిపి నేతలు , నాయకులు ,కార్యకర్తలు....



**సిరివెళ్ల (పల్లె వెలుగు)**

సిరివెళ్లమండలం కోటపాడు గ్రామంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గ్రామంలో అంబరాన్ని అంటిన సంబరాలు గ్రామ సర్పంచ్ దూదేకుల హుస్సేన్ బి గురప్ప సుబ్బయ్య శెట్టి పాల్గొని గ్రామ వైసిపి నాయకులతో కేక్ కట్ చేసి సంబరాలు చేశారు... ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు రఘురాం రెడ్డి, లత పామిడి సవాలి, బబుల్, దస్తగిరి, మధు నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామ వైసిపి నాయకులు పాల్గొన్నారు...

## ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజం.



**.వెల్దండ కంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి కన్యాకుమారి జోగయ్య**

వెల్దండ డిసెంబర్ 21 పల్లె వెలుగు దినపత్రిక:

వెల్దండ మండల కేంద్రంలో మొదటి విడతలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో వెల్దండ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్, బీజేపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కానుగుల కన్యాకుమారి జోగయ్య పోటీ చేసి ప్రత్యర్థి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ తో ఓడిపోవడం జరిగింది. మండలంలో ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పును గౌరవించి, గెలుపోవటములను సమానంగా స్వీకరిస్తున్నానని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు మీద అభిమానంతో 2001 లో టిఆర్ఎస్ పార్టీలో చేరి నేటి వరకు ప్రజల పక్షాన కొనసాగుతున్నానని తెలిపారు. ఇప్పటివరకు మూడుసార్లు ఓటమి చెందినా నేను ఎక్కడ కూడా నిరుత్సాహపడలేదని, ఓటమి గల కారణాలను తెలుసుకుంటూ, ప్రజాక్షేత్రంలో, ప్రజల సమస్యలపై మరింత బలంగా పోరాడుతానని తెలిపారు. వెల్దండ ప్రజలు నన్ను ఆదరిస్తున్నారు కానీ ఓ స్వార్థ నాయకుడి వల్ల తాను ఓడిపోతున్నానని , ప్రజలు ఆయనకు బుద్ధి చెప్పే రోజు త్వరలోనే వస్తుందని అన్నారు. వెల్దండలో గత 30 సంవత్సరాల నుండి ఒక పార్టీలో ఉంటూ మరో పార్టీకి లీడర్లు సహకరించే ఆనవాయితీ కొనసాగుతుందని దానిని ప్రజలు గమనించి తిప్పి కొట్టాలని అన్నారు.జరగబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల బరిలో మళ్లీ పోటీ చేస్తామని కానుగుల కన్యాకుమారి జోగయ్య చెప్పారు.

## శ్రీ కొత్తూరు సుబ్బరాయుని దేవస్థానం కు 69 వేలు నగదు విరాళం



-ఆలయ ఈవో యం.రామక్రిష

కొత్తూరు. డిసెంబర్ 21 . (పల్లె వెలుగు ):

ప్రముఖ శైవ క్షేత్రము కొత్తూరు లో వెలసి యున్న శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవస్థానము నందు భక్తుల సౌకర్యార్థం ప్రతి ఆది, మంగళ, వారముల యందు నిర్వహించ బడుతున్న నిత్యాన్నదానమునకు భక్తులు 69116/- అరవై తొమ్మిది వేల నూటాపదవారురూపాయలు ఆదివారం విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఇ రామక్రిష? తెలపారు.కర్నూలు పట్టణ మునకు చెందిన నాగరిత్విక్ అనే భక్తుడు స్వామి వారి ఇల వెల్పు కావడంతో మొక్క బడిగా రూ : 69116/-లు ను విరాళంగా ఇచ్చారు. వారికి అభిషేకములు వేషేశ పూజలు నిర్వహించి ప్రసాదము అంద జేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో యం.రామక్రిష?, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై రాజీలేని పోరాటం: యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ



- ఘనంగా యూజేఎఫ్ వ్యవస్థాపక కమిటీ సమావేశం
- జనవరిలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణకు సన్నద్ధం
- సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, ఇళ్ల స్థలాల సాధనే లక్ష్యం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

జర్నలిస్టుల సంక్షేమం, వ ృత్తిపరమైన హక్కుల సాధన కోసం యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (%ఖజీఫీ%) నిరంతరం క ృషి చేస్తుందని ఆ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ అన్నారు. ఆదివారం సాయంత్రం కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయంలో యూజేఎఫ్ వ్యవస్థాపక కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందరరేగా సంఘ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై పలు కీలక నిర?యాలు తీసుకున్నారు. సమావేశంలో తీసుకున్న ప్రధాన నిర?యాలు:

సంఘం ఆధ్వర్యంలో రూపొందిస్తున్న నూతన సంవత్సరం క్యాలెండర్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకురావాలని, దీని విజయవంతంలో ప్రతి సభ్యుడు భాగస్వామి కావాలని నిర?యించారు. అలాగే, ప్రతి నెలా మొదటి శనివారం తప్పనిసరిగా వ్యవస్థాపక కమిటీ సమావేశం నిర్వహించాలని తీర్మానించారు. ఈ నెలలో జరగనున్న కమిటీ రెన్యువల్స్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు సభ్యులందరికీ నోటీసులు జారీ చేయాలని అధ్యక్ష, కార్యదర్శులు పేర్కొన్నారు.ప్రభుత్వం ముందు ప్రధాన డిమాండ్లు: జర్నలిస్టుల చిరకాల వాంఛలైన పలు అంశాలపై పోరాడాలని ఈ సందరరేగా నిర?యించారు: 60 ఏళ్లు దాటిన సీనియర్ జర్నలిస్టులకు తక్షణమే పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. స్థానిక పత్రికల నిబంధనలను సడలించి, ప్రతి పత్రికకు ఐదు అక్రిడిటేషన్లు మంజూరు చేయాలి.

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం మూడు సెంట్ల స్థలం కేటాయించి, ఇళ్ల నిర్మాణానికి సహకరించాలి.పాల్గొన్న సభ్యులు:ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు చిన్న రామాంజనేయులు, నగర అధ్యక్షులు పి నాగేంద్రుడు, పి.యూసుఫ్ ఖాన్, యు.రాజశేఖర్, వి.విజయ్ కుమార్, గిలిగిత్త విజయ్ కుమార్, ఎస్. వరప్రసాద్ తదితరులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్రాతపూర్వకంగా తెలియజేశారు. రానున్న వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సిద్ధం కావాలని సభ్యులకు పిలుపునిచ్చారు.

# జగనన్న జన్మదిన శుభాకాంక్షలు,,,,,

### -మాజీ పార్లమెంటు సభ్యురాలు బుట్టారేణుక

ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 21

ఎమ్మిగనూరు పట్టణంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక కార్యాలయంలో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు కార్యకర్తల కోలాహల నడుమ అత్యంత ఉత్సాహభరితంగా జరిగాయి.ఎమ్మిగనూరు పట్టణం/మండలం, గోనెగండ్ల మండలం, నందవరం మండలాల నుంచి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, సామాన్య ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని పండుగ వాతావరణం స ృష్టించారు. “కార్యాలయం జగనన్న! జగనన్న నూరేళ్లు జీవించాలి!” అనే నినాదాలు అంబరాన్ని తాకాయి.మొదటబుట్టా రేణుక బుట్టా శివ నీలకంఠ బుట్టా ప్రతుల్ భారీ కేక్ కట్ చేసి సంబరాలు ప్రారంభించారు. బుట్టా రేణుక ఆధ్వర్యంలో కేక్ కటింగ్ అందరూ “హ్యాపీ బర్త్‌డే టు యూ జగన్ అన్న!” అని నినదించి ఆనందం పంచుకున్నారు.

అనంతరం రక్తదాన శిబిరం ప్రారంభమైంది. బుట్టా రేణుకమ్మ రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ఔపచారికంగా ఘటించారు. జగనన్న సేవా మార్గాన్ని అనుసరించి ఎమ్మిగనూరు పట్టణం/మండలం, గోనెగండ్ల, నందవరం మండలాల నుంచి యువకులు, మహిళలు, వివిధ వర్గాల కార్యకర్తలు భారీగా రక్తదానం చేశారు. స్థానిక ఆసుపత్రులకు ఇది అమూల్య సహాయంగా మారింది

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షుడు బుట్టా ప్రతుల్ మహానేత వై.ఎస్. రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యకర్తలు “వై.ఎస్. జగన్ అన్న నాయకత్వం వ ృద్ధి చెందాలి! జగనన్న నూరేళ్లు జీవించాలి!” అని ఉత్సాహంగా నినదించారు.

కార్యక్రమంలో బుట్టా రేణుక మాట్లాడుతూ వై,యస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పరిపాలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సంక్షేమ విప్లవాన్ని స ృష్టించింది - ప్రతి గ్రామం, వార్డుకు గ్రామ-వార్డు సచివాలయాల వ్యవస్థ ఏర్పాటు చేసి 35 శాఖల సేవలను డోర్‌స్టెప్ వాలంటీర్ల ద్వారా అందించి ప్రజల సమస్యలను



స్థానికంగా పరిష్కరించారు, కరోనా మహమ్మారి సమయంలో రాష్ట్రవ్యాప్త ఉచిత ఆక్సిజన్, మెడిసిన్లు, భోజనాలు, వ్యాక్సినేషన్‌లతో ప్రజలను కాపాడారు, ఆరోగ్యశ్రీని విస్తరించి 17 కొత్త మెడికల్ కళాశాలలు నిర్మించి ఉచిత చికిత్సలకు మార్గం సుగమం చేశారు, నవరత్నాల పథకాలు - అమ్మ ఒడి (మహిళలకు ఆర్థిక సహాయం), రైతు భరోసా (రైతులకు పంటల బీమా, రుణ మాఫీ), విద్యా దీవెన (విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్), చెయ్యూత (ఉద్యోగాలు), పెన్షన్ కనుక (వ ృద్ధులకు పెన్షన్లు), ఆసరా (అనాథలకు సహాయం), షాదీ తోఫా (వివాహ సహాయం), పెదలందారికి ఇల్లు (పేదలకు ఇళ్లు), ఇతర సంక్షేమ పథకాలతో మహిళలు, రైతులు, యువత, పేదలకు నేరుగా ప్రయోజనాలు అందించి అవినీతిని అరికట్టి ప్రజల హ ృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు

అలాగే పార్టీ శ్రేణులను ఉద్దేశించి బుట్టా రేణుక మాట్లాడుతూ “మీరు పిలవగానే వచ్చి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసే నాయకులు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు.

జగనన్న ఆశీర్వాదంతో మీ కోరికలు నెరవేరాలని దేవుడు ఆశీస్సులు ప్రసదించాలి. మేము ఎల్లప్పుడూ మీ వెంట ఉంటామని, మీ ప్రేమ మా కుటుంబం ఎప్పటికీ మరచిపోదు. నా భర్త బుట్టా శివ నీలకంఠ సేవనే మార్గంగా ఎంచుకుని ప్రజలకు నిత్యం సేవ చేస్తూ మా అండగా నిలుస్తున్నారు” అని భావోద్వేగంగా తెలిపారు.బుట్టా ప్రతుల్ మాట్లాడుతూ, “ఈ జన్మదినోత్సవాలు పండుగ వాతావరణంలో ఘనంగా జరిగాయి. జగనన్న ముఖ్యమంత్రి కాలంలో ‘వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పరిపాలన యువతకు ఉపాధి విప్లవాన్ని తీసుకొచ్చి భవిష్యత్తును మార్చేసింది - చైతన్య ఉద్యోగాలు, చెయ్యూత పథకాల ద్వారా లక్షలాది యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి నియామకాల వేగాన్ని







పెంచారు, గ్రామ-వార్డు సచివాలయాలు, 2.5 లక్షల వాలంటీర్ల వ్యవస్థలో యువతకు స్థానిక స్థాయి ఉద్యోగాలు, నాయకత్వ అవకాశాలు స ృష్టించారు, ఉద్యోగ మేళాలు, అమరావతి విశ్వవిద్యాలయం, 17 మెడికల్ కళాశాలలతో విద్యా-ఉద్యోగ అవకాశాలు విస్తరించారు, %మీావీజు%లకు ప్రోత్సాహాలు, స్టార్టప్‌లకు రుణ సహాయాలు, యువ సామాజిక ఉత్తరాధికారుల పథకం, కరోనా సమయంలో కూడా ప్రత్యేక యువ ఉద్యోగ కేటాయింపులు చేసి యువ శక్తిని ప్రజా సేవలో, ఆర్థిక వ్యవస్థలో ఛేల్చి ఆంధ్రప్రదేశ్‌ను యువత రాజ్యంగా మార్చారు - ఈ పాలన యువతకు నిజమైన అవకాశాలు, ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చి దేశ భవిష్యత్తును నిర్మించింది!.ఈ కార్యక్రమం ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఐక్యత, జగనన్న పట్ల అచంచల అభిమానానికి ప్రతీకగా మారింది. పార్టీ జగనన్న నాయకత్వంలో మరింత బలపడి పోరాటం కొనసాగిస్తుందని సంకల్పించింది.



# నిండు జీవితానికి రెండుచుక్కలు..

చిన్నారుల భవిష్యత్తుకు బంగారు మెట్లు.

పోరుమామిళ్ల డిసెంబర్ 21 (పల్లె వెలుగు )

చిన్నారుల ఆరోగ్యం, ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచి యనమల సుధాకర్ పాల్గొన్నారు,
ఈ సందరరేగా చిన్నారులను ఎత్తుకుని, ఆప్యాయంగా పలకరించి వారికి పోలియో చుక్కలు వేశారు.
పోలియో మహమ్మారిని పూర్తిగా తరిమికొట్టడానికి ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు (0-5 ఏళ్లు) తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సర్పంచియనమల సుధాకర్ కోరారు.
ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ పంచాయతీ కార్యదర్శి ఓబులేసు మరియు వార్డు సభ్యులు షరీఫ్ మరియు దర్వేస్,
వైద్య సిబ్బంది ఏఎన్ఎం జోత్స్న, అంగడి వాడి టీచర్ సుభాషిని ఆశా కార్యకర్తలు ఆసుపత్రి సిబ్బంది మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




# ప్రపంచ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్.


## ప్రపంచ ప్రఖ్యాత భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ . అసాధారణ గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్.

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఆదిమ మానవుడు వస్తువులను పశువులను లెక్కించడానికి సాంకేతికంగా రాళ్లను,చెట్ల పై గీసిన గీతలను ఉపయోగించేవాడు. అవి క్రమంగా అంకెలను, భౌతిక విషయాల నుంచి వేరుచేసి ఆరూప భావముతో గుర్తించడంతో గణితానికి తొలి సోపానం ఏర్పడినది. అనేక ప్రాంతాలలో అనేక పద్ధతులు ప్రయత్నాల నుంచి ఊపిరి పోసుకున్న గణితము, కాల క్రమేనా అభివ ృద్ధి చెందుతూ మానవ నాగరికతకు కొత్త మార్గాలను సూచిస్తూ, అవసరాలను తీరుస్తుంది. ఆయా నాగరికతలలో తరువాత కాలములో, ఆధునిక యుగములో ఎందరో మేధావులు గణితాభివ ృద్ధికి ఎంతో క ృషి చేశారు అలాంటి వారిలో శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ ప్రముఖులు. అందువల్ల శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం గా డిసెంబర్ 22 న జరుపుకొందరు . మానవునికి గణిత ప్రయోజనాలు అనంతము. నిత్యజీవితంలో గణితము ఉపయోగించని వారు ఉండరు. సమస్యలు లేని మానవుడు లేడు, సమస్యలు లేని సమాజము లేదు,సమస్యలు లేని దేశమంటూ లేదు, సమస్యలు సాధించుకుంటూ పోవడమే మానవుని మనుగడ. ప్రతి సమస్య పరిష్కారానికి తార్కిక పద్ధతులను,ఆలోచన రీతులను,మనము గణితము నుండే పరిష్కారాన్ని కనుగొంటాము అంటే గణితము సమస్య పరిష్కారానికి చక్కని దిక్సూచి లాంటి పరికరము. ప్రతి వ్యక్తి నిద్రలేచింది మొదలు పడుకునే వరకు గణితమును ఉపయోగిస్తూనే ఉంటాడు. శిశువు జన్మించినప్పటి నుంచి మరణించేంతవరకు (హ ృదయ స్పందన ) గణిత శాస్త్రాన్ని ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఉపయోగిస్తాడు. ఇలాంటి గణిత శాస్త్రాన్ని శ్రీనివాస అయ్యంగార్ చేసిన సేవలు నేటి ఆధునిక యుగానికి అద్దం" వంటివి అనుటలో అతిశయోక్తి లేదు. భారతీయ గణిత చరిత్ర ఆర్యభట్ట కాలములో స్వర? యుగము నుండి భాస్కరాచార్య వరకు అప్రతిహత మానంగా సాగింది. భాస్కరాచార్యుని తర్వాత కాలములో బహుశ, విదేశీ దండయాత్రల వలన కాబోలు గణితము కళా విహీనమైనది. భారతీయుల వేదాలలో, ఉపనిషత్తులలో సాహిత్యములో,రామాయణము,ఇతిహాసాలలో,యజ్ఞ యాగాది, హెూమాలు, నిర్వహణ విధానాలలోనూ మంత్ర, తంత్ర శాస్త్రాలను,పురాణాలలోనూ,వేదాంత శాస్త్రాలలో, కావ్య నాటకాలలో గణిత ప్రస్తావనలు వివరణలు ఉన్నవి అని భారతీయ గణిత శాస్త్ర పరిశోధకుల అభిప్రాయము వ్యక్తమవుతున్నది అలాంటి గణిత శాస్త్ర అభివ ృద్ధికి ఆధునిక కాలములో క ృషి చేసిన వారు శ్రీనివాస రామానుజన్.

శ్రీనివాస రామానుజన్ ఒక సాధారణ సాంప్రదాయ బ్రాహ్మణ కుటుంబంలో 1887 డిసెంబర్ 22 న తమిళనాడులోని ఈ రోడ్డు లో జన్మించారు. శ్రీనివాస రామానుజన్ చిన్ననాటి నుండి అసాధారణ తెలివితేటలు చూపేవాడు. శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రముతో పాటు, ఇంగ్లీషు,సంస్క ృతము, రోమ్ సామ్రాజ్య చరిత్ర, దేహ విజ్ఞానము మొదలగునవి అధ్యయనం చేసేవారు.ఉపాధ్యాయుడు తరగతిలో ఒక సంఖ్యను అదే సంఖ్యచే భాగించిన ఒకటి వస్తుంది అని చెప్పినప్పుడు సున్నాను సున్నాచే(0, 0గా 1) భాగించినప్పుడు ఒకటి ఎలా వస్తుందా? ప్రశ్నించి ఆశ్చర్యపరిచాడు. త్రికోణమితి తన 12 సంవత్సరములకు పూర్తి చేసిన అత్యంత ప్రజ్ఞాశాలి. శ్రీనివాస రామానుజన్ ను ఎక్కువగా ప్రభావితం చేసేది కార్ వ్రాసిన సినాప్సిస్ సుమారుగా 6 వేలకు పైగా నిరూపణలు ఇవ్వబడ్డ సిద్ధాంతాలు ఉన్నాయి. కుంభకోణము టౌన్ హైస్కూల్లో చదివి మద్రాసు యూనివర్సిటీ మెట్రికులేషన్ ప్రథమ శ్రేణిలో ఉత్తీరు?డైనాడు. స్కాలర్షిప్ తో కుంభకోణం గవర్నమెంట్ కాలేజీలో ఎఫ్ ఏ. లో చేరి గణిత శాస్త్రము అత్యంత శ్రద్ధగా చదివి, మిగిలిన సబ్జెక్టులను నిర్లక్ష్యం చేయడం వల్ల ఎఫ్ ఏ. పరీక్షలలో ఫెయిల్ అయ్యాడు.




అందువల్ల స్కాలర్షిప్ పోవడం జరిగింది. 1909 సంవత్సరము జానకి అమ్మళ్ తో వివాహమైనది. అనేక ఆర్థిక ఇబ్బందుల వల్ల విద్యార్హత లేకపోవడం కారణంగా ఉద్యోగము రాకపోవడం వంటి ప్రతికూల పరిస్థితులలో కూడా వింత చదరాలు, ప్రధాన సంఖ్యలు నంబర్ థియరీ, ఇంటిగ్రల్స్ వంటి అనేక అంశాలపై అంశాలపై పరిశోధనలు చేశాడు. పరిశోధనా ఫలితాలను చిన్న చిన్న, తెల్ల టావు పేపర్లపై , మరియు నోటు పుస్తకాలపై రాసేవాడు. ఆ నోటు పుస్తకాలను చూసి ఇండియన్ మ్యాథమెటికల్ సొసైటీ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ వి.రామస్వామి అయ్యంగర్, డిప్యూటీ కలెక్టర్ గారు, శ్రీనివాస రామానుజన్ కు నెలసరి ఉపకార వేతనము వచ్చేటట్లు చేశారు. అయితే శ్రీనివాస రామానుజన్ ఆ ఉపకార వేతనము పై ఎక్కువ కాలము ఆధారపడటానికి ఇష్టపడక రామానుజన్ మద్రాసు పోర్టు ట్రస్టులో నెలకు 25 రూపాయల జీతానికి గుమ్మాస్తాగా చేరాడు. డాక్టర్ వాకర్ అని గణిత శాస్త్రవేత్త 1913 లో ఒక ఉన్నతశ్రేణి గణిత శాస్త్రజ్ఞుడు మాత్రమే రాయగల సూత్రాలను ఒక సాధారణ గుమస్తా ఉద్యోగం చేసే శ్రీనివాస రామానుజన్ ప్రతిపాదించడం చూసి ఆశ్చర్యపడి మద్రాస్ యూనివర్సిటీ నుంచి పరిశోధన ఉపకార వేతనం నెలకు 75 రూపాయలు వచ్చే విధంగా చేశాడు. అంతేకాక శ్రీనివాస రామానుజన్ పరిశోధనలను, పరిశీలనా నిమిత్తము కేంబ్రిడ్జి ప్రొఫెసర్ జి హెచ్. హార్డీకి పంపారు." ఒక పిచ్చివాడు లేదా ఉన్నత స్థాయి గణిత శాస్త్రవేత్త మాత్రమే" రాయగల ఆ ఫలితాలకు ఆశ్చర్యపోయిన జి హెచ్.హార్డీ శ్రీనివాస రామానుజాను కేంబ్రిడ్జికి ఆహ్వానించారు. 1914 మార్చిలో ఇంగ్లాండుకు వెళ్లారు. అక్కడ నిరంతర గణిత సాధన,కఠోర పరిశోధనలు, క్రమశిక్షణతో, అనారోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా, కఠోరంగా శ్రమిస్తూ, సుమారుగా ఆరు సంవత్సరాల కాలములో 32 పరిశోధనా పత్రాలు సమర్పించిన ఘనత రామానుజనుకు దక్కుతుంది. 1918 లో పరిశోధనలకు గాను రాయల్ సొసైటీ ఆఫ్ ఇంగ్లాండ్ శ్రీనివాస రామానుజనుకు అత్యంత ప్రతిష్టాత్మకమైన లి ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీలి బిరుదును ఇచ్చి గౌరవించింది. అదే సంవత్సరము శ్రీనివాస రామానుజన్ "కేంబిడ్జి ట్రినిటీ కళాశాల ఫెలో "గా ఎన్నికయ్యాడు.

1919 సంవత్సరములు ఆరోగ్యము క్షీణించటముతో భారతదేశానికి తిరిగి వచ్చారు.శారీరక, మానసిక శ్రమ,అనుకూలము కాని వాతావరణము,కఠినమైన ఆహారపు అలవాట్లు శ్రీనివాస రామానుజన్ ను మేధస్సును ఏమీ చేయలేకపోయినా, శరీరాన్ని మాత్రము వ్యాధిగ్రస్తుణి? చేశాయి. వైద్యులు, విద్యావేత్తలు, అభిమానులు అన్ని విధాల వైద్య వసతి సదుపాయాలు ఆయనకు కల్పించిన ప్రయోజనం లేకపోయింది.1920 ఏప్రిల్ నెల 20వ తేదీన స్వర్గస్తులయ్యారు. శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రవేత్త అనేది ప్రధానము కాదు ఆయన మానవమేధస్సు ఎంత గొప్పది అని నిరూపించాడు. నంబర్ థియరీ సంబంధించిన సిద్ధాంతాలు నేడు క్యాన్సర్ పరిశోధనలు చక్కగా ఉపయోగపడుతున్నాయి. ఆరోగ్యం క్షీణించిన చివరి రోజులలో కూడా రామానుజన్ మాక్- తీటా ఫంక్షన్స్ పై చేసిన పరిశోధనలు జగత్ ప్రసిద్ధమైనవి. శ్రీనివాస రామానుజన్ ఉన్న అసాధారణ తెలివితేటలు అంత ద్ద ృష్టి అతన్ని ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్తను చేశాయి. సంఖ్యా గణితానికి శ్రీనివాస రామానుజన్ ఎనలేని సేవ చేశాడు. శ్రీనివాస రామానుజన్ అనారోగ్యంతో హాస్పటల్లో ఉన్నప్పుడు ప్రొఫెసర్ హార్డీ పరామర్శించడానికి టాక్సీ వాహనంలో వచ్చారు. శ్రీనివాస రామానుజన్ గారు టాక్సీ నంబరును చెప్పి దాని విశేషతను తెలియజేశారు. ట్యాక్సీ నంబరు 1729. ఇది రెండేసి గణాల మొత్తంగా రెండు రకాలుగా వ్రాయగల మిక్కిలి చిన్న సంఖ్య అని క్షణకాలములో గుర్తించ గలిగిన అత్యంత ప్రజ్ఞ వంతుడు రామానుజన్.1729 =10 3o 9 3ా 12 3 o 1 3. ప్రధాన సంఖ్యలపై రామానుజన్ ఇచ్చిన వివరణలు ఈనాటికి ప్రసిద్ధి చెందినవి. మ్యాజిక్ స్క్వేర్స్ కు పై చేసిన పరిశోధనలు చిన్న,చిన్న పుస్తకాలుగా రాసుకున్న మేధావి. సమున్నత సంయుక్త సంఖ్యలు( %ఎజచీ (ఎఅస్త్రష్ట్రశీఎ జశీఎజూశీంశ్రీవ చీబఎఎవతీం%) అనే భావనను ప్రవేశపెట్టిన గణిత శాస్త్రవేత్త.1903 -1910 సంవత్సర మధ్యకాలములో కనుగొన్న ఫలితమే రోగర్ - రామానుజన్ సర్వసమీకరణంగా పేరుందాయి . రెండు కంటే పెద్దదైన ప్రతి సరి సంఖ్య రెండు ప్రధాన సంఖ్యల మొత్తంగా రాయగలమని చెప్పిన వారు శ్రీనివాస రామానుజన్. 4ా 2o2, 6ా 3o3, 8ా5o3, 10ా7o3. సుమారుగా 1500 మంది విద్యార్థులు 30 మంది ఉపాధ్యాయులతో ఉండే పాఠశాల "టైం టేబుల్ "(టైం టేబుల్) ను ఉపాధ్యాయుని సూచన మేరకు ఒక్కడే ఎలాంటి తేడాలు లేకుండా అతి తక్కువ సమయంలో వేసిన గొప్ప శాస్త్రవేత్త. ఆధునిక కంప్యూటర్ పద్ధతిలో జూ విలువను17.5 మిలియన్ దశాంశములకు సవరించి కనుగొన్నవారు రామానుజన్. శ్రీనివాస రామానుజన్ స్మారకార్థం రామానుజన్ " ఇనిస్టూట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ '1950లో స్థాపించారు. అలాగే గణిత శాస్త్రానికి చేసిన సేవలను గుర్తింపుగా భారత ప్రభుత్వం 1962 లో తపాలా బిళ్ళను విడుదల చేసింది. శ్రీనివాస రామానుజన్ గణితమే జీవితముగా గడిపాడు. గణిత శాస్త్రములో అమోఘమైన తెలివితేటలను ప్రదర్శించిన ఒక అరుదైన మేధావిగా స్థానము ఎప్పటికీ చరిత్రలో విశిష్టంగానే ఉంటుంది అనుటలో ఎలాంటి సందేహము లేదు. శ్రీనివాస రామానుజన్ జీవహింస చేయరాదు అన్న సూక్తిని నిజజీవితంలో ఆచరించి చూపించిన గణిత శాస్త్రవేత్త. గణిత శాస్త్రము సకల శాస్త్రాలతో, బాహ్యంగా - అంతర్గతంగా, మానవుని నిజ జీవితంతో సహ సంబంధాన్ని కలిగి ఉంటుంది అనుట సత్యం అని బలపనూరు

ఎం.ఎండి.రఫీ.గణిత శాస్త్ర అధ్యాపకులు, ఉత్తమ ఉపాధ్యాయ విద్యావేత్త అవార్డు గ్రహీత తెలిపారు.

## వైయస్సార్ యువసేన ఆధ్వర్యంలో,,,,,,



**వైఎస్ జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు,,,,,**

**నందవరం పల్లె వెలుగు డిసెంబర్ 21**





నందవరం మండలంలో కనకవీడు గ్రామంలో ఎస్సీ కాలనీ వైయస్సార్ యువసేన ఆధ్వర్యంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కనకవీడు వైఎస్ఆర్ యువసేన ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు ఇలా ఎన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి నిండు నూరేళ్లు ఉండాలని దేవుని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మత్తయ్య, ప్రభుదాస్, ప్రకాష్, కిషోర్ ,విజయ్, బొబ్బిలి పులి, ముక్కరన్న , మారేసు ,పాల్ రాజ్, అబ్బో, సురేష్, మొండి రాజు, ప్రేమ్ రాజ్, రాజు, సంసోన్ ,ప్రశాంత్, ఆనందు, జయరాజు, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు

## ప్రతిసారి రెండు చుక్కలు పల్స్ పోలియో వేయించుకోవాలి





**గ్రామ అధ్యక్షులు డబ్బా ఈరన్న,,,,**

నందవరం పల్లె వెలుగు డిసెంబర్ 21

ప్రతిసారి రెండు పల్స్ పోలియో చుక్కలు వేయించుకోవాలి నందవరం మండలంలో కనకవీడు గ్రామంలో టీడీపీ పార్టీ ఆదేశాలు మేరకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయానాగేశ్వర్రెడ్డి ఆదేశాల మేరకు పోలియో . ఈ కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షులు డబ్బా ఈరన్న మాట్లాడతు ఐదు సంవత్సరల లోపు పిల్లలు అందరికి పోలియో చుక్కలు వేయించాలని నీవా రించే మార్గం అని చెప్పడం జరిగింది ముఖ్య మంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు ప్రతి పని కూడ బాధ్యతగా తీసుకొని ముందుకు పోవాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు మరియు కనకవీడు టీడీపీ పార్టీ కార్యకర్తలు. రాంబాబు. మోజెష్. ఈరన్న. ఆశవర్కర్లు. అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గాదె ఇన్నయ్యకు 14 రోజుల రిమాండ్..

హైదరాబాద్: మావోయిస్టులకు మద్దతుగా వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై ప్రముఖ సామాజిక కార్యకర్త గాదె ఇన్నయ్యను జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు అరెస్ట్ చేశారు. తెలంగాణలోని జనగామ జిల్లాలో ఆదివారం ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం హైదరాబాద్‌లోని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆయన్ను చంచల్‌గూడ సెంట్రల్ జైలుకు తరలించారు.

జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలంలో గాదె ఇన్నయ్య నిర్వహిస్తున్న అనాథాశ్రమానికి ఆదివారం ఉదయం చేరుకున్న ఎన్ఐఏ బృందాలు, ఆయన్ను గంటకు పైగా ప్రశ్నించి అదుపులోకి తీసుకున్నాయి. ఇటీవల మరణించిన మావోయిస్టు అగ్రనేత కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ వికల్ప్ అంత్యక్రియల సందర్భంగా ఇన్నయ్య మావోయిస్టు ఉద్యమానికి మద్దతుగా రెచ్చగొట్టే ప్రసంగం చేశారని ఎన్ఐఏ ఆరోపించింది.

నిషేధిత సీపీఐ (మావోయిస్ట్) సంస్థకు మద్దతు కల్పించడం, వారి కార్యకలాపాలను ముందుకు తీసుకెళ్లే ఉద్దేశంతో ఉండటం, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ప్రజలను పురిగొల్పడం వంటి అభియోగాలపై ఇన్నయ్యపై కేసు నమోదు చేశారు. ఆయనపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నివారణ చట్టం (ఉపా)లోని సెక్షన్లు 13, 29తో పాటు భారతీయ న్యాయ సంహిత (%దీచీ%)లోని సెక్షన్ 152 కింద కేసులు నమోదు చేసినట్లు ఎన్ఐఏ అధికారులు వెల్లడించారు.

ఇన్నయ్యపై ఉపా కింద కేసు నమోదు కావడం ఇది మొదటిసారి కాదు. 'భారత్ బచావో' అనే సంస్థలో నాయకుడిగా ఉన్న ఆయనపై 2023లో కూడా ఇలాంటి కేసే నమోదైంది. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ చంద్రన్నకు నిధులు చేరవేస్తున్నారన్న ఆరోపణలతో అప్పట్లో కేసు నమోదు చేశారు. ఆ కేసులో ఖమ్మంకు చెందిన వైద్యుడు డాక్టర్ ఎం.ఎఫ్. గోపీనాథ్‌తో పాటు మరికొందరి పేర్లను చేర్చారు.

గతంలో నక్సలైట్‌గా ఉండి, ఆ తర్వాత సామాజిక కార్యకర్తగా మారిన ఇన్నయ్య, ప్రభుత్వ విధానాలను, ముఖ్యంగా మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్లను తీవ్రంగా విమర్శిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆయన ఎన్ఐఏ నిఘాలో ఉన్నట్లు తెలుస్తోంది. తాజా అరెస్టుతో మావోయిస్టు సానుభూతిపరులు, అర్బన్ నక్సలైట్లపై ఎన్ఐఏ తన దృష్టిని మరింత కేంద్రీకరించినట్లు స్పష్టమవుతోంది.

## రైల్వే టికెట్ ధరల పెంపు

న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ సర్కారు దేశ ప్రజలపై మరో భారం మోపింది. టికెట్ ధరలను పెంచుతూ భారతీయ రైల్వే ప్రకటన చేసింది. ప్రతి 500 కిలోమీటర్ల దూరం ప్రయాణానికి నాన్ ఏసీ టికెట్లపై రూ.10 అదనపు భారం పడనున్నది. పెరిగిన రైల్వే ఛార్జీలు డిసెంబర్ 26 నుంచి అమలులోకి వస్తాయి. సబర్బన్ రైలు ప్రయాణ ఛార్జీలను రైల్వే పెంచలేదు. అయితే ఎక్కువ దూరం ప్రయాణాలకు సంబంధించిన ఛార్జీలు పెరిగాయి. కాగా 215 కిలోమీటర్ల దూరం వరకు జనరల్ క్లాస్ రైలు టికెట్ల రేట్లలో ఎలాంటి మార్పూ లేదు. 215 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరాలకు కిలోమీటరుకు ఒక పైసాను రైల్వే పెంచింది. అలాగే మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఎయిర్ కండిషన్డ్ లేని (నాన్ ఏసీ) కోచ్‌ల్లో ప్రయాణాలకు కిలోమీటరుకు 2 పైసలు పెంచింది. ఎయిర్ కండిషన్డ్ (ఏసీ) కోచ్‌లలో ప్రయాణ ఖర్చు కూడా కిలోమీటరుకు 2 పైసలు పెరిగింది. దీంతో నాన్ ఏసీ, ఏసీ కోచ్‌ల్లో ప్రయాణాలకు ప్రతి 500 కిలోమీటర్ల దూరానికి రూ.10 అదనంగా ఖర్చు పెరుగుతుంది. పెరిగిన కొత్త ఛార్జీలు డిసెంబర్ 26 నుంచి అమలులోకి వస్తాయని రైల్వే తెలిపింది.

ఛార్జీల పెంపు వల్ల రైల్వే ఆదాయం ఏటా రూ. 600 కోట్లు పెరుగుతుందని పేర్కొన్నది. రైల్వే ఉద్యోగుల వేతనాల ఖర్చు రూ.1,15,000 కోట్లకు, పెన్షన్ ఖర్చు రూ.60,000 కోట్లకు పెరిగిందని రైల్వే వివరించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రైల్వే కార్యకలాపాల మొత్తం ఖర్చు రూ.2,63,000 కోట్లకు పెరిగినట్టు పేర్కొన్నది. ఈ నేపథ్యంలో కార్గో, ప్రయాణీకుల ఛార్జీల పెంపుపై దృష్టి సారించినట్టు రైల్వే వెల్లడించింది. కాగా టికెట్ ధరలను పెంచడం ఇది ఈ ఏడాది రెండోసారి కావడం గమనార్హం. ఇప్పటికే ద్రవ్యోల్బణం ప్రభావంతో దేశంలో నిత్యవసరాల ధరలు తీవ్రమవుతున్నాయి. దీంతో సామాన్యుడి ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇప్పుడు రైల్వే ఛార్జీల బాదుడుతో వారి జేబులకు చిల్లులు పడనున్నా యి. నిరుద్యోగం, అమలులో లేని కనీసవేతనాలు, వేతనాలు పెరగకపోవడం వంటి పరిస్థితులతో కష్టాలను ఎదుర్కొంటున్న ప్రజలు.. తాజాగా మోడీ సర్కారు తీసుకున్న నిర?యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనరల్ బోగీల సంఖ్య పెంచని రైల్వే.. టికెట్ ధరల పెంపుతో పేద, మధ్య తరగతి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదని తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

## ఉపాధికి ఆచరణాత్మక ముగింపు

ముంబయి : వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) (వీబీ జీ రామ్ జీ)తో మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ (ఎంజీఎన్ఆర్ఈజీఏ)కు కేంద్ర ప్రభుత్వం ఆచరణాత్మకంగా ముగింపు పలికిందని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ఆదివారం విమర్శించారు. మహారాష్ట్రలోని లాతూర్‌లో విలేకరులతో ప్రశాంత్ భూషణ్ మాట్లాడుతూ కేంద్రం కేవలం ఈ పథకం పేరు మాత్రమే మార్చలేదని, మొత్తం పథకాన్ని కూడా మార్చిందని తెలిపారు. ఇప్పటివరకూ ఉన్న ఎంజీఎన్ఆర్ఈజీఏ అనేది హక్కు ఆధారిత పథకమని, దీని ద్వారా ప్రతీ గ్రామీణ కుటుంబానికి కనీసం వేతనంతో కనీసం 100 రోజుల పనిచేసే ప్రాథమిక హక్కుగా ఉందని, అయితే ఇప్పుడు దీన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా తొలగించిందని ప్రశాంత్ భూషణ్ తెలిపారు. కేంద్రం ఇప్పుడు దీన్ని బడ్జెట్ ఆధారిత పథకంగా మార్చివేసిందని విమర్శించారు.

ఈ పథకానికి ఎంత కేటాయించాలో, రాష్ట్రాలు ఎంత శాతం కేటాయించాలో కూడా తామే చెబుతామని కేంద్రం అంటుందని, కాబట్టి ఈ పథకాన్ని సమర్థవంతంగా ముగించారని ప్రశాంత్ భూషణ్ తెలిపారు. గతంలో కూడా కేంద్ర ప్రభుత్వం ఈ పథకంపై వివిధ మార్గాల్లో ఆంక్షలు విధించిందని ఆయన గుర్తుచేశారు. 'బెంగాల్‌లో మాదిరిగా.. కేంద్రం అనేక ఏండ్లుగా ఎంజీఎన్ఆర్ఈజీఏ కోసం డబ్బును కేటాయించలేదు. ఈ పథకాన్ని ముగించాలనే వారు కోరుకున్నారు. ఇప్పుడు చట్టపరంగా.. ఆచరణాత్మకంగా వారు (కేంద్రం) ఈ పథకాన్ని ముగించారు' అని ప్రశాంత్ భూషణ్ తెలిపారు. అలాగే, డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ (డీపీడీపీ) చట్టం, భారతీయ న్యాయ సంహిత కింద దేశద్రోహ నిబంధనపై కూడా ప్రశాంత్ భూషణ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలతో అనేక ఆంక్షలను విధిస్తున్నారని తెలిపారు. 'ఇవే కాకుండా..ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడే వ్యక్తులను ఉపా, మనీలాండరింగ్ నిరోధకం చట్టం లేదా ఏదో ఒక విధంగా ఇరికించడాన్ని మనం చూస్తున్నాం. వాక్ స్వాతంత్ర్యాన్ని అంతం చేయడానికి వారు (కేంద్రం) శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. కానీ వారు ఇంకా పూర్తిగా విజయం సాధించలేదు' అని ప్రశాంత్ భూషణ్ తెలిపారు.

## పెన్షనర్లపై కేంద్రం కుట్ర



మిర్యాలగూడటౌన్

ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు పెన్షన్ రాకుండా కేంద్ర ప్రభుత్వం కుట్రచేస్తోందని, దీన్ని సంఘటిత శక్తితో ఎదుర్కోవాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జాతీయ నాయకులు జనార్దన్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ఎస్ఆర్ ఫంక్షన్‌హాలులో నిర్వహించిన తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టీఏపీఆర్పీఏ-టాప్రా) నల్లగొండ జిల్లా మహాసభలో సంఘం జాతీయ నాయకులు జనార్దన్‌రెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్యే, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర అధ్యక్షతన జరిగిన సభలో జనార్ధన్‌రెడ్డి, నారాయణరెడ్డి మాట్లాడారు. ఉద్యోగ విరమణ చేసిన వారికి తప్పనిసరిగా పెన్షన్ అందించడం రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని అన్నారు. దాన్ని కాలరాసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యత్నిస్తున్నదని విమర్శించారు. ఆర్థిక సంక్షోభాన్ని బూచిగా చూపించి 2026 నుంచి పెన్షన్ పాలసీలో మార్పులు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు.

పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తుల చేతిలో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వం.. వారి సలహా మేరకే పెన్షన్‌పై దాడి చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ దివాళాకోరు విధానాలపై పోరాటానికి టాప్రా సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం జూలకంటి మాట్లాడుతూ.. దేశంలో సామాజిక రుగ్మతలను తొలగించే బాధ్యత పెన్షనర్లపై ఉందన్నారు. 30 నుంచి 40 ఏండ్లకు పైగా ఉద్యోగం చేసి వృద్ధాప్యంలో ఉద్యోగ విరమణ పొందిన వారు వారి జీవనం కోసం ఇచ్చే పెన్షన్ బెనిఫిట్స్‌పై కుట్రలు చేయడం అన్యాయమన్నారు. మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు ఇవ్వాల్సిన బకాయిలు ఇవ్వకుండా తప్పించుకొని తిరుగుతుందని విమర్శించారు. ఖజానాలో డబ్బులు లేవని తనను కోసినా డబ్బులు లేవని చెప్పడం ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్‌రెడ్డికి తగదన్నారు. ఈ మహాసభలో టాప్రా జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్, ఆహ్వాన సంఘం అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, టాప్రా రాష్ట్ర కమిటీ సభ్యులు రమేశ్, ఎల్.మాధవరెడ్డి, నాయకులు డాక్టర్ లింగా అరుణ, కృషా?రెడ్డి, అబ్దుల్ ఖాదర్, కొక్కడాల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఉపాధి హామీ' పేరు మార్చడం సరికాదు



, మొయినాబాద్

ఉపాధి హామీ చట్టం పేరు మార్చడం సరికాదని, మహాత్మా గాంధీ పేరు తొలగించి ఉపాధి చట్టం ఉసురు తీయొద్దని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఇది బీజేపీ చేస్తున్న రాజకీయ కుట్రగా అభిప్రాయపడ్డారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్ ఎక్స్ రోడ్డు వద్ద పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ముందుగా గ్రామంలో ర్యాలీ తీసి, మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి మహేశ్‌కుమార్‌గౌడ్ హాజరై మాట్లాడారు. గ్రామీణ పేదల చెమటతో నడిచే చారిత్రాత్మక ఉపాధి చట్టం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడం గాంధీజీకి మాత్రమే కాదు, దేశంలోని కోట్లాది గ్రామీణ పేదలకు చేసిన ఘోర అవమానమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికే ఈ పథకానికి నిధులు తగ్గించడం, బకాయిలు పెంచడం, పనిదినాల్లో కోతలు విధించడం ద్వారా గ్రామీణ ఉపాధి హక్కును కేంద్ర ప్రభుత్వం బలహీనపరుస్తున్నదని ఆరోపించారు. ఇప్పుడు రాజకీయ ద్వేషంతో మహాత్మా గాంధీ పేరు కూడా తొలగించాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఈ పథకం ద్వారా గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు గణనీయంగా తగ్గాయని, నిరుపేద కుటుంబాలకు జీవనాధారం కలిగిందని తెలిపారు. గాంధీ పేరును తొలగించే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని, లేకపోతే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రెటరీ చల్లా వంశీచంద్‌రెడ్డి, పార్టీ ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, వీర్లపల్లి శంకర్, చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి భీమ్‌భరత్ తదితరులు పాల్గొన్నారు.

## కోసిగిలో హిందూ సమ్మేళనం కార్యక్రమం.



పల్లె వెలుగు: కోసిగి...

కర్నూలు జిల్లా కోసిగిలో ఘనంగా హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. హిందూ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్లబండ కృష?వదూత పీఠాధిపతి మరి స్వామి తాత, కామవరం మట్టం పూజ్యులు పిఠాధిపతి, మరియు ఆలూరు రాఘవేంద్ర హాజరయ్యారు. హిందూ సమ్మేళన కార్యక్రమంలో పిఠాధిపతుల మాట్లాడుతూ హిందూ సంప్రదాయం అంటే వేల సంవత్సరాల జీవన విధానం, పూజలు, యోగ, ధ్యానం, పండుగలు వంటి పురాణాలు, భగవద్గీత, వేదాలు, సంస్కృతిలో చెప్పిన విధంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని, మన భారత దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరు భరతమాత ముద్దుబిడ్డలమని హిందువులుగా జీవిస్తే గొప్ప వరంగా భావించాలని వారు అన్నారు. అనంతరం చిన్నారులు సాంస్కృతిక నృత్యాలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి బజరంగ్ దళ్, హిందూ బంధువులు, తదితరులు పాల్గొన్నారు.



## అగసనూరు లో ఘనంగా మాజీ సీఎం బర్త్ వేడుకలు..



ప్రియతమ నేత కు జగన్మోహన్ రెడ్డి కి జన్మదిన శుభకాంక్షలు..

బిస్కెట్లు, బ్రెడ్లు పంపిణీ..

కోసిగి, డిసెంబర్ – 21 (పల్లెవెలుగు): మంత్రాలయం నియోజకవర్గం వైయస్సార్సీపి పార్టీ ఎమ్మెల్యే వై. బాలనాగి రెడ్డి ఆదేశాల మేరకు కోసిగి మండల ఇంచార్జ్ మురళి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధి అగసనూరు గ్రామంలో ఆదివారం సాయంత్రం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఆంధ్రప్రదేశ్ ప్రియతమ నేత, వైఎస్ఆర్సిపి ముద్దుబిడ్డ మాజీ సీఎం వై. జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమంలో జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి గజమాలతో అందంగా అలంకరించి జగన్ చిత్రపటం ఎదుట జగన్ ఫోటో తో కేక్ తయారు చేసి అంగరంగ వైభవంగా పెద్ద ఎత్తున కేక్ కట్ చేశారు. ఈ సందరరేగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ 2029లో మళ్లీ జగన్ సీఎం అవ్వడం ఖాయం, ప్రజల కష్టాలు తీరం ఖాయమని ఈ సందరరేగా వారు తెలిపారు. గ్రామంలో ఉండే వై. బాలనాగి రెడ్డి (భీమా) కుటుంబ అభిమానులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి చిన్నారులు, ముసలివాళ్లు, బాలింతలకు బిస్కెట్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు జరుపుకున్న బొప్పాపురం ప్రజలు

పోరుమామిళ్ల డిసెంబర్ 21 (పల్లె వెలుగు)






పులివీడు పంచాయతీ బొప్పాపురం క్రిస్టియన్ నగర్ లో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు పురస్కరించుకొని క్రిస్టియన్ నగర్ కాలనీలో సాయంత్రం పులివీడు పంచాయతీ సర్పంచి రఘునాథ రెడ్డి గారి మరియు మాజీ ప్రభుత్వ సలహాదారుడు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి గారి మరియు పెద్దలు పూజలు ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి గారి మరియు బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా మేడం గారి ఆశీస్సులతో జగన్మోహన్ రెడ్డి వేడుకలు క్రిస్టియన్ నగర్ లో జరగడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ వైఎస్సార్సీపి ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కడుగు బాబు మరియు పులివీడు పంచాయతీ ఎస్సీ సెల్ విభాగ అధ్యక్షుడు చాట గుండు మనోహర్ ఏడో వార్డు నెంబర్ మరియు మాల మహానాడు నాయకుడు చాటకొండ విజయ ప్రతాప్ మరియు మానం రవి ఇంకా గ్రామస్తులు మహిళలు చిన్న పిల్లలు కాలనీ యూత్ మరియు రత్నాకర్ వంశి దంతలపల్లె యూత్ పాల్గొని సంతోషముగా కేక్ కట్ చేయడం జరిగింది

# వై,యస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

ఎమ్మిగనూరు పల్లె వెలుగు డిసెంబర్ 21
ప్రజల మద్దతుతో, సేవా కార్యక్రమాలతో కనీవినీ ఎరుగని సంబరాలు ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై,యస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా, అట్టహాసంగా నిర్వహించబడ్డాయి
ఎమ్మిగనూరులో నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడడం విశేషం భారీ ర్యాలీతో ప్రారంభమైన సంబరాలు

స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నుండి వైయస్ఆర్ కూడలి వరకు పార్టీ శ్రేణులు, యువత,అభిమానులు వేలాదిగా పాల్గొన్న భారీ ర్యాలీ ఈ వేడుకలకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది,పార్టీ జెండాలు, నినాదాలు, కార్యకర్తల మోతల మధ్య సాగిన ఈ ర్యాలీ ఎమ్మిగనూరు రాజకీయ చరిత్రలో మరో మైలురాయిగా నిలిచింది
వైయస్ఆర్ కూడలికి చేరుకున్న అనంతరం, దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు
ప్రజా సంక్షేమానికి తన జీవితాన్ని అంకితం చేసిన ఆ మహానేతను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను కొనసాగించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని నాయకులు స్పష్టం చేశారు
వైయస్ఆర్ కూడలి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందరరేగా 53 కేజీల భారీ కేక్‌ను పార్టీ శ్రేణులతో కలిసి ఎర్రకోట రాజీవ్ రెడ్డి కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు
ఈ సందరరేలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు
మెగా బ్లడ్ బ్యాంక్ సేవలోనే నిజమైన సంబరం జన్మదిన వేడుకలకు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది మెగా బ్లడ్ బ్యాంక్ శిబిరం. శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఎర్రకోట రాజీవ్ రెడ్డి మరియు ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు
ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఒక్క పిలుపుతోనే ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో పార్టీ శ్రేణులు, యువకులు, అభిమానులు రక్తదానం చేసేందుకు స్వఛరేదంగా దాదాపు 300 మంది తరలివచ్చారు



ఎర్రకోట రాజీవ్ రెడ్డి పిలుపే ఒక ప్రభంజనమైనట్లు దృశ్యాలు ఎమ్మిగనూరులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఉన్న ప్రజా ఆదరణకు నిదర్శనంగా నిలిచాయి
రాజీవ్ రెడ్డి స్వయంగా రక్తదాతల వద్దకు వెళ్లి వారి ఆరోగ్యం గురించి తెలుసుకొని, ప్రతి ఒక్కరిని ప్రత్యేకంగా పలకరించి, రక్తదానం చేసిన వారికి ప్రశంసలు అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ
మనం చూస్తున్న
ఈ అభిమానం, ఈ స్పందన ఎర్రకోట కుటుంబంపై ప్రజలకు ఉన్న ప్రేమకు నిదర్శనం
ఇలాంటి అభిమానాన్ని ఎంత డబ్బు పెట్టినా కొనలేం. ప్రజలే మా నిజమైన బలం అని పేర్కొన్నారుప్రభుత్వ హాస్పిటల్‌లో సేవా కార్యక్రమము లో భాగముగా నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ హాస్పిటల్‌కు వెళ్లిన రాజీవ్ రెడ్డి, అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు పాలు, బ్రెడ్, పండ్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు
ఈ సందరరేగా రోగులతో మాట్లాడి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటూ ధైర్యం చెప్పారు
రాజీవ్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినాన్ని సేవా భావంతో సార్థకం చేస్తూ బిఆర్ బసి రెడ్డి చేపట్టిన ఈ కార్యక్రమంలో వైయస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం సందరరేగా అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు భోజన వసతులు కల్పించడం ద్వారా మానవతా విలువలను నిలబెట్టిన గొప్ప కార్యాన్ని బిఆర్ బసి రెడ్డి నిర్వహించారు
సమాజంలో సహాయం అవసరమైన వారికి చేయూత అందించడం వైయస్ కుటుంబ ఆశయాలకు ప్రతీకగా నిలుస్తూ, “ప్రజలతోనే నాయకత్వం” అనే భావనకు బలమైన
ఈ సేవా కార్యక్రమం ద్వారా
అనాధ పిల్లల ముఖాల్లో చిరునవ్వులు పూయించగా, వృద్ధులకు ఆత్మీయతతో కూడిన భోజనం అందించి మానవీయ విలువలను గుర్తు చేశారు
రాజీవ్ రెడ్డి మార్గదర్శకత్వంలో, వైయస్సార్





కాంగ్రెస్ పార్టీ సేవా దృక్పథాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా బిఆర్ బసి రెడ్డి చేసిన ఈ ప్రయత్నం ప్రతి కార్యకర్తకు ప్రేరణగా నిలుస్తుంది.
రాజకీయాలకు మించిన సామాజిక బాధ్యతను గుర్తు చేస్తూ, నాయకత్వం అంటే కేవలం పదవులు కాదుప్రజల పట్ల బాధ్యత అని మరోసారి నిరూపించారు
ఈ సేవా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన బిఆర్ బసి రెడ్డి
వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో కొనసాగాలని మనసూర్తిగా ఆకాంక్షిద్దాం
కార్యక్రమంలో ఎమ్మిగనూరు పట్టణం %ఉ% మండలం
నందవరం మండలం
గోనెగండ్ల మండలం కు చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ కమిటీ సభ్యులుఅనుబంధ విభాగాల ప్రతినిధులు
మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు
వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు
ఎంపీపీలు, ఎంపీటీసీలు
సర్పంచులు, కో–ఆప్షన్ సభ్యులు,
వార్డు మెంబర్లు, పార్టీ నాయకులు
రాజీవ్ రెడ్డి యువసేన సభ్యులు
కార్యకర్తలు, అభిమానులు
మరియు నియోజకవర్గ ప్రజలు
పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## పల్స్ పోలియో చుక్కలు ,,,,,



## మండల కన్వీనర్ కాసింవలి,,,,,,

నందవరం పల్లె వెలుగు డిసెంబర్ 21:
రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో మీ పిల్లలకు పోలియో చుక్కలు వేయించండి. 0 నుంచి 5 సంవత్సరాల వయసులోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి.. పోలియో రహిత భారతదేశం కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దాం.
ఎమ్మెల్యే బీ వీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నందవరం మండల కన్వీనర్ ఖాసింవలి మరియు టీడీపి నాయకులు తిమ్మారాజ్, డి. లక్ష్మన్న, బాపురం శీను, ఓ. లక్ష్మన్న, గిర్నీ ఈశ,జి. వెంకటేష్,చుక్క. దుల్లయ్య, జి. బంగారి, సి. మహేష్.బీరప్ప స్వామి దగ్గర వేయించారు.

## సిరివెళ్ల కోటపాడు గ్రామంలో ఆరోగ్య కేంద్రంలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం



సిరివెళ్ల:(పల్లె వెలుగు)

కోటపాడు గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ టీడీపీ నాయకుడు శేష ఓబుల్ రెడ్డి చేతులమీదుగా అలాగే నీటి సంఘం చైర్మన్ బూసి రెడ్డి ప్రారంభించారు. ఈ సందరరేగా చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయించి కార్యక్రమానికి శుభారంభం చేశారు. ఈ సందరరేగా శేష ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ,

“ప్రతి ఒక్క చిన్న పిల్లవాడికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలి. పోలియో రహిత భారతదేశంగా, వికలాంగులు లేని దేశంగా మన దేశాన్ని తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి” అని పిలుపునిచ్చారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన ప్రశంసించారు. ఈ సందరరేగా పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు సుబ్బారావు గ్రామ ప్రజలు, ఆరోగ్య శాఖ సిబ్బంది, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu
RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com